

ఆలోచనల ప్రవాహాలు మీ మన స్సు గుండా వెళతాయి-అవి వ స్తాయి మరియు వెళ్తాయి... మీరు ఆ ఆలోచనలలో ఒకదా నిని పట్టుకోవచ్చు మరియు దానిని వెళ్ళనివ్వకపోవచ్చు. పాత గ్రామోఫోన్ రికార్డ్ గాడిలో సూది గుచ్చుకున్నట్లు మీ మన స్సులో ఒక ఆలోచన కూరుకుపో యినప్పుడు, దానిని ఆందోళన అంటారు,మరియు చింత దుఃఖాన్ని కలిగిస్తుంది. అన్ని దుఃఖా లు గత సంఘటన లేదా ఆలోచ న లేదా కోరికలో చిక్కుకోవడం వల్ల పుడతాయి!

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ

ప్రజా దీవెన

www.prajadeevena.com

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 12 | సంచిక : 01 | శనివారం | 7 నవంబర్ 2026 | పేజీలు : 04 వెల ₹5

రాబడులు మరింతగా రాబట్టుదాం



నిర్ణీత గడువులోగా ఆదాయ లక్ష్యాలను సాధించాలి

ఆదాయం పెంచేందుకు కీలక చర్యలు

త్వరలో ల్యాండూలింగ్ పారిశ్రామిక భూముల క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ప్రజా దీవెన, హైదరాబాద్ : రాష్ట్ర, ఆర్థిక వనరులను బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన ఆదాయ లక్ష్యా లను నిర్ణీత గడువుల్లో సాధించేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందిన చాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టివిక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ భూములు, పారిశ్రామిక లేఅవుట్లు, ల్యాండ్ పూలింగ్, భూముల వేలం ద్వారా ఆదాయ సమీకరణకు ఉన్న అవ కాశాలను పూర్తిస్థాయిలో వినియో గించుకోవాలని, ఈ ప్రక్రియలో ఎ. రదర్శకత, సమర్థతకు ప్రాధా న్యం

మిగతా 2 లో

కొడంగల్‌లోనే మూడురోజులు సీఎం

మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్.. ఎక్స్‌పోను ప్రారంభించనున్న రేవంత్

రూ.9,053 కోట్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



ఆరురకాల బియ్యాలపై కేంద్రం ఆంక్షలు

వ్యాపారులు, మిల్లర్లకు కేంద్రం ఆదేశం.. ప్రతి శుక్రవారం ఆన్‌లైన్‌లో లెక్కలు

తెలంగాణ, ఏపీ సహా ఐదు దక్షిణాది రాష్ట్రాలకు నిల్వ పరిమితులపై అధికారం

2027 జనవరి 31 వరకు అమల్లో

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా ఐదు దక్షిణాది రాష్ట్రాల్లో వరి ధాన్యం, బియ్యంపై నిల్వ పరిమితులు విధించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రుతుపవనాల లోటు, అసమాన వర్షాలతో బియ్యం ధరలు పెరుగుతున్నాయి. అక్రమ నిల్వలను అడ్డుకునేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా వ్యాపారులు, టోకు, చిల్లర వర్తకులు, పెద్ద రిటైల్ ఛైన్లు, ప్రాసెసర్లు, మిల్లర్లు తమ వద్ద ఉన్న బియ్యం, వరి ధాన్యం నిల్వలను తప్పనిసరిగా వెల్లడించాలని కూడా ఆదేశించింది.

02

అక్రమాలపై ఆకస్మిక తనిఖీలు

ఎనిమిది రోజుల్లో 370 కేసులు

- రైస్‌మిల్లులు, రిటైల్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు
- 25 కిలోలే నింపి 26 కిలోల లేబుల్
- భారీ ఎత్తున జీఎస్టీ ఎగవేతలు

రైతు కన్నీళ్లకు రేవంత్ ప్రభుత్వమే కారణం



రైతు కన్నీళ్లకు జవాబు జవాబు చెప్పాలి

ఇది రేవంత్ సర్కార్ తెచ్చిన కరువే

ఎకరాకు రూ. 5 వేల సాయం చేయాలి

పంటల బీమా ఇవ్వాలి

మెదక్ జిల్లా నర్సాపూర్ లో ఎండిన పంటలు చూసి రైతులను ఓదార్చిన బీఆర్ఎస్ నేత హరీష్ రావు

తెలంగాణలో ప్రస్తుతం ఉన్నది అతివృష్టి, అనావృష్టి కానేకాదని, ముమ్మా టికీ ఇది 'రేవంత్ వృష్టి' అని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్రరావు విమర్శించారు. నదుల్లో పుష్కలంగా నీళ్లు ఉన్నప్పటికీ ప్రభుత్వం సకాలంలో మోటార్లు నడపకపో వడంతో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని ఆరోపించారు.



02

పునరుద్ధరణకు కార్యాచరణ

తొలి విడతలో అన్నారం, సుందిళ్ల..

- 2028 జూన్ కల్లా మేడిగడ్డ బ్యారేజీ కూడా సిద్ధం
- రెండు విడతలుగా 'కాళేశ్వరం' పునరుద్ధరణ పనులు!
- డిజైన్లకు సీడబ్ల్యూసీ ఆమోదం తెలిపిన వెంటనే ప్రారంభం
- కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

8,500 నెలవారీ పాస్ 4,000కే

మెట్రో-ఆర్టీసీ ఉమ్మడి పాస్ ధరలు భారీగా తగ్గింపు

రూ.400 రోజువారీ పాస్ ఇకపై రూ.275కే

దీపావళి నుంచే అమలులోకి కొత్త ధరలు

02





కర్రెగుట్టల్లో మావోయిస్టు డంప్ కలకలం

అందులో 711 బీజీఎల్ షెల్స్.. స్వాధీనం చేసుకున్న భద్రతా దళాలు

కర్రెగుట్టల్లో మావోయిస్టులు దాచిపెట్టిన భారీ ఆయుధాల డంప్‌ను భద్రతా బలగాలు గుర్తించాయి. ఆ డంప్‌లో ఉన్న 711 బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్ (బీజీఎల్) షెల్స్‌ను బీజాపూర్ జిల్లాకు చెందిన కోబ్రా, సీఆర్‌పీఎఫ్ దళాలు శుక్రవారం స్వాధీనం చేసుకున్నాయి.

02

రాబడులు మరింతగా రాబట్టుదాం

మొదటి పేజీ తరువాయి

ఇవ్వాలని సూచించారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణపై ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉపసంఘం సమావేశం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగింది. సభ్యులు, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు సమావేశంలో పాల్గొన్నారు. ప్రతి శాఖ వారాల వారీగా తగిన కార్యా తరణ ప్రణాళికలను రూపొందించుకోవా"లని, నిర్దేశిం చిన లక్ష్యాలను సాధించేలా పురోగతిని క్రమం తప్ప కుండా సమీక్షించాలని ఆదేశించారు.

పారిశ్రామిక లేఅవుట్లు, క్రమబద్ధీకరణలతో ఆదాయ వ్యూహం..

పారిశ్రామిక లేఅవుట్లు, పాత పారిశ్రామికవాడల్లో భూముల వినియోగం, క్రమబద్ధీకరణ ద్వారా ఆదాయ సమీకరణకు ఉన్న అవకాశాలను సమీక్షించారు. నిర్దేశిత ఆదాయ లక్ష్యాన్ని సాధించేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. పారిశ్రా మిక భూములకు సంబంధించిన ప్రక్రియలను వేగ వంతం చేసి, అజామాబాద్, బాలానగర్, హఫీజ్‌పేట వంటి పారిశ్రామిక ప్రాంతాల్లో యూనిట్లవారీగా ≤ భూముల క్రమబద్ధీకరణ, అనుమతుల ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. బీ–కేటగిరీ, సూక్ష్మ పారిశ్రామిక యూనిట్లకు సంబంధించిన ప్రతి పాదనలను సమగ్రంగా పరిశీలించాలని, పారిశ్రామిక వేత్తలకు ప్రయోజనం కలిగించడంతో పాటు ప్రభుత్వా నికి అదనపు ఆదాయం సమకూరేలా చర్యలు చేపట్టా లని పేర్కొన్నారు.

ల్యాండ్ పూలింగ్ తో రాబడి... భవిష్యత్తులో ప్రభుత్వ ప్రాజెక్టులు మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవ సరమైన



భూములను ముం దుగానే గుర్తించాలని ఉప ముఖ్యమంత్రిసూచించారు. ల్యాండ్ పూలింగ్ ప్రక్రియలో పాల్గొనే అన్ని వర్గాలకు స్పష్టతతో పాటు ప్రయోజనం కలిగేలా ప్రణాళికా బద్ధమైన, పారదర్శకమైన విధానాన్ని రూపొందించా లన్నారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా ప్రభుత్వానికి సమకూరే భూ వనరులను అభివృద్ధి ప్రాధాన్య తలకు అనుగుణంగా వినియోగించుకునే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా ప్రభుత్వ వాటాగా లభించే భూము లను నిర్దిష్ట ప్రజా అవసరాలకు వినియోగించేందుకు స్పష్టమైన విధానాన్ని రూపొందించా అని ఆదేశించా రు. అసైన్డ్ భూములకు సంబంధించిన అంశాలను చట్టపరమైన నిబంధనలు, ప్రజా ప్రయోజనాలకు అను గుణంగా సమగ్రంగా పరిశీలించి, తగిన ప్రతి పాదన లను మంత్రివర్గ పరిశీలనకు సమర్పించాలని సూచిం చారు. హెచ్ఎండీఏ, టీజీబఐసీ పరిధిలోని భూముల అభివృద్ధి, వేలం ద్వారా ఆదాయ సమీకరణకు ఉన్న అవకాశాలను కూడా ఉప ముఖ్యమంత్రి సమీక్షించా రు. వేలానికి అనువైన లేఅవుట్లను గుర్తించాలని, ప్రధాన రహదారులకు మెరుగైన అనుసంధా నం. అభివృద్ధికి అవకాశాలు ఉన్న ప్రాంతా లకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. భూముల వేలం ప్రక్రియను దశలవారీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

అమ్మకానికి సిద్ధం ఉన్న భూములతో డిజిటల్ వేదిక

భూముల వివరాలు, లేఅవుట్ల స్థితి, వేలానికి సిద్ధంగా ఉన్న ప్లాట్లు, వివిధ కార్యక్రమాల పురోగతి వంటి సమగ్ర సమాచారాన్ని ఒకే డిజిటల్ వేదికపై ఆం దుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.

పునరుద్ధరణకు కార్యాచరణ

తొలి విడతలో అన్నారం, సుందిళ్ల..

2028 జూన్ కల్లా మేడిగడ్డ బ్యారేజీ కూడా సిద్ధం

రెండు విడతలుగా 'కాళేశ్వరం' పునరుద్ధరణ పనులు!

డిజైన్లకు సీడబ్ల్యూసీ ఆమోదం తెలిపిన వెంటనే ప్రారంభం

కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

ప్రజా దీవెన, హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలను రెండు విడతల్లో పునరుద్ధరించాలని ప్రభుత్వం యోచిస్తోంది. తొలి విడతలో 2027 జూన్ కలా అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులు/పునరుద్ధరణ పనులు చేపట్టి, రెండో విడతలో 2028 జూన్‌లోపు మేడిగడ్డ పునరుద్ధరణ/మరమ్మతులు చేపట్టనుంది. ఇందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తోంది. కేంద్ర నీటి, విద్యుత్ పరిశోధన కేంద్రం(సీడబ్ల్యూపీఆర్ఎస్–పుణె) ఈనెల 25వ తేదీ కల్లా 2డీ నమూనా అధ్యయనం పూర్తి చేస్తే, ఈనెల 30వ తేదీ నాటికి కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) నుంచి డిజైన్లకు ఆమోదం తీసుకోవాలని ప్రభుత్వం అనుకుంటోంది. దానికంటే ముందుగా ఈనెల 20కల్లా పునరుద్ధరణకు క్యాబినెట్ ఆమోదం తీసుకొని, పాత ఏజెన్సీ(నిర్మాణ సంస్థ)లకే పనులు అప్పగించి, మూడు బ్యారేజీల వద్ద క్యాంపుల ఏర్పాటు ప్రక్రియ చేపట్టాలని అనుకుంటున్నారు. తాజా అంచనాల ప్రకారం మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ పనులకు రూ.1833 కోట్లు (ఇందులో పన్నులు రూ.423 కోట్లు) వ్యయం కానుంది. అలాగే, అన్నారం బ్యారేజీ పునరుద్ధరణకు రూ.1210 కోట్లు (ఇందులో పన్నులు రూ.270 కోట్లు), సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులకు రూ.1150 కోట్లు(ఇందులో పన్నులు రూ.250కోట్లు) వ్యయమవుతుంది. మొత్తంగా ఈ పనులకు రూ.4193 కోట్లు(ఇందులో పన్నులు రూ.943 కోట్లు) వ్యయం కానుందని అంచనా.

మేడిగడ్డ పునరుద్ధరణకు మూడు మార్గాలు!

కాళేశ్వరంలోని అత్యంత కీలకమైన మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లాకు 2023 అక్టోబరు 21న కుంగగా... రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చాయి. ఈ బ్లాకులో 6 పిల్లర్లను తొలగించాలా? లేక ఏడో బ్లాకు మొత్తం తొలగించాలా? అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. నిజానికి, 2019 నవంబరులో వరదల అనంతరం మేడిగడ్డ గేట్లు మూయగా... బ్యారేజీల దిగువ భాగంలోని సీసీ బ్లాకులు, రక్షణ వ్యవస్థలన్నీ చెల్లాచెదురు అయినట్లు గుర్తించారు. మరమ్మతుల కోసం డి జైన్లు అందించాలని మేడిగడ్డ నిర్మాణ సంస్థ కోరినప్పటికీ అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని ఉత్తర , ప్రత్యుత్తరాల రూపంలో తేలింది. ఆ తర్వాత నిర్వహణ లేకపోవడం, బ్యారేజీల్లో నిరంతరం నీటిని నిల్వ ఉంచడం వల్ల బ్యారేజీ దెబ్బతిన్నట్లు తేలింది. మేడిగడ్డ కుంగిన రోజున 10 టీఎంసీలకు పైగా నీటిని బ్యారేజీ నుంచి ఖాళీ చేశారు. ఇదే క్రమంలో అన్నారం, సుందిళ్లలో సీపేజీలు భారీగా బయటపడ్డాయి. దాంతో ఆ బ్యారేజీల్లో నిల్వలు ఖాళీ చేయాలని, మరమ్మతులు చేసే దాకా బ్యారేజీ గేట్లను తెరిచే ఉంచాలని జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ(ఎన్డీఎస్ఏ) సిఫారసు చేసింది. అయితే ఇప్పుడు డిజైన్లు సిద్ధం కావడం, అంచనాలు కూడా రూపొందించడంతో సీడబ్ల్యూసీ అనుమతులు రాగానే బ్యారేజీల మరమ్మతులకు ఉపక్రమించాల్సి ఉంటుంది. కాగా, మేడిగడ్డకు మూడు ప్రత్యామ్నాయాలను డిజైన్ల సంస్థ సూచించింది. ఏడో బ్లాకులో ఆరు పిల్లర్లు తొలగించి ఇతర పిల్లర్ల లాగే కొత్తగా పిల్లర్లు కట్టి... స్టిల్లింగ్ బేసిన్‌ను విస్తరించడం అందులో ఒకటోది. ఆరు పిల్లర్లు తొలగించి స్పిల్‌వేతోపాటు పాండ్ లెవల్‌లో క్రెస్ట్ నిర్మాణం చేపట్టడం రెండోది. మూడోది ఏడో బ్లాకును పూర్తిగా తొలగించి ఇతర బ్లాకుల మాదిరిగానే కొత్త బ్లాకు నిర్మించడం, లేదా స్పిల్‌వే నిర్మించడం. ఇందులో ఏ మార్గాన్ని ఎంచుకుంటారనేది సీడబ్ల్యూసీ ఆమోదం తర్వాతే తేలనుంది.

మూడు బ్యారేజీలకూ డయాఫ్రం వాల్‌లు

పునరుద్ధరణ పనుల్లో భాగంగా మూడు బ్యారేజీలకు ఎగువ, దిగువ భాగాల్లో డయాఫ్రం వాల్‌ల నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది. డయాఫ్రం వాల్‌లు కట్టకపోతే మూడు బ్యారేజీలు మనుగడ సాగించే పరిస్థితులు ఉండవని గుర్తించారు. ఇక, ప్రపంచంలో ఏ దేశంలో వినియోగించని విధంగా బ్యారేజీల నిర్మాణంలో సీకెంట్ పైల్స్ వినియోగించారు. వాటి అమరిక సరిగ్గా లేకపోవడంతో బ్యారేజీల్లో నీటి నిల్వతో ఒత్తిడి పెరిగి, ఆ ఒత్తిడి సీకెంట్ పైల్స్ లోపాలతో బ్యారేజీ దిగువ భాగంలోని ఇసుక మైనింగ్(ఇసుక వెళ్లిపోవడం)తో మేడిగడ్డ కుంగింది. అన్నారం, సుందిళ్లలో సీపేజీలు ఏర్పడ్డాయి. భవిష్యత్తులో పంపింగ్ కోసం బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయాలంటే డయాఫ్రంవాల్‌ల నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందని నిపుణులు గుర్తించారు. అంతేకాకుండా మూడు బ్యారేజీల్లో కూడా స్టిల్లింగ్ బేసిన్(గేట్ల నుంచి విడుదలయ్యే వరదలోని శక్తిని నిర్వీర్యం చేసే వ్యవస్థ)లను విస్తరించాలని నిర్ణయించారు. సీడబ్ల్యూసీ డిజైన్లకు ఆమోదిస్తే ప్రభుత్వం పనులకు ఉపక్రమిస్తుంది.

2027 జూన్ తర్వాత పంపింగ్

అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పూర్తయితే 2027 జూన్ తర్వాత కన్నెపల్లి(మేడిగడ్డ), సిరిపురం(అన్నారం), సుందిళ్ల(కాసిపేట) పంపులు ప్రారంభించనున్నారు. 2027 జూన్ తర్వాత ప్రాణహితకు వరద రానుంది. దాంతో వరదల అనంతరం పంపింగ్‌ను ప్రారంభించనున్నారు. అది కూడా ఎల్లంపల్లి నీటి అవసరాల మీద ఆధారపడి ఉండనుంది.

నేటి నుంచి మెగా రైతు మేళా

కొడంగల్ నియోజకవర్గం హకీంపేటలో 3 రోజుల పాటు నిర్వహణ..

9న సీఎం బహిరంగ సభ:తుమ్మల

ప్రజా దీవెన, హైదరాబాద్ : కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం హకీంపేటలో శనివారం నుంచి మూడు రోజుల పాటు మెగా రైతు మేళా నిర్వహిస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడం, వ్యవసాయంలో వస్తున్న నూతన ఆవిష్కరణలను పరిచయం చేయడమే ఈ మేళా లక్ష్యమని మంత్రి వివరించారు. ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు జరగనున్న ఈ రైతుమేళాను సీఎం రేవంత్ శనివారం ప్రారంభిస్తారని తెలిపారు. ప్రారంభోత్సవం అనంతరం రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రగతిశీల రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి చర్చిస్తారని వివరించారు. అలాగే, ఈనెల 8 తేదీ, ఆదివారం హకీంపేటలో స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశమవుతారని, అనంతరం వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు. నవంబరు 9న పది జిల్లాలకు



చెందిన సుమారు 50 వేల మంది రైతులు పాల్గొనే భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని తుమ్మల వెల్లడించారు. ఇక, మెగా రైతు మేళాలో ఏర్పాటు చేస్తున్న 150 ప్రదర్శన స్టాళ్ల ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్రాలు, డ్రోన్లు, నూతన సాగు పద్ధతులు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలపై ప్రత్యక్ష అవగాహన కలుగుతుందని మంత్రి తెలిపారు.

రైతులా వెళ్లి తుపాను నష్టం గురించి తెలుసుకున్న మంత్రి తుమ్మల

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాన్వాయ్‌ని పక్కనపెట్టి.. కర్ర చేతపట్టుకుని తన అనుచరుడి బైకుపై సాధారణ రైతులా వెళ్లి తుపాను బాధిత రైతులతో మాట్లాడారు. ఇటీవలి మురసు తుపాను కారణంగా భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిన నేపథ్యంలో... ఆయన శుక్రవారం ఉదయం దమ్మపేట మండలం గండుగులపల్లి పరిసరాల్లోని పొలాలకు వెళ్లారు. ద్విచక్రవాహనంపై తిరుగుతూ తుపాను, మల్లెపూల వాగు ఉధృతి కారణంగా జరిగిన నష్టాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడి ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. నష్టం వివరాలను ప్రభుత్వానికి అందజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

కొడంగల్‌లోనే మూడురోజులు సీఎం

మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్.. ఎక్స్‌పోను ప్రారంభించనున్న రేవంత్

రూ.9,053 కోట్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ప్రజా దీవెన, హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం నుంచి మూడు రోజుల పాటు తన సొంత నియోజకవర్గం కొడంగల్‌లో పర్యటిస్తారు. ఇందుకు అధికార యంత్రాంగం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. తన పర్యటనలో భాగంగా దుద్యాల మండలం హకీంపేట్‌లో మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభించడంతో పాటు కొడంగల్ నియోజకవర్గంలో రూ.9,053 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం శంకుస్థాపనలు చేస్తారు. అలాగే రూ.46.08 కోట్లతో నిర్మించిన వివిధ ప్రభుత్వ భవనాలను ప్రారంభించనున్నారు. సీఎం తొలిరోజు పర్యటన అధికారిక షెడ్యూల్ మేరకు.. శనివారం మధ్యాహ్నం 1.55 గంటలకు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థ ప్రాంగణం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 2.30 గంటలకు హకీంపేటకు చేరుకుంటారు. 2.40 నుంచి 3.30 గంటల వరకు రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభించి స్టాళ్లను సందర్శిస్తారు. ఆ తర్వాత గంట పాటు ఆదర్శ, ప్రగతిశీల రైతులు, శాస్త్రవేత్తలతో సీఎం సమావేశమై ముఖాముఖి మాట్లాడనున్నారు. సాయంత్రం 4.30 గంటల నుంచి 5.30 గంటల వరకు పారిశ్రామికవేత్తలతో భేటీ అయి చర్చించనున్నారు. అనంతరం గంట పాటు హకీంపేట్ ఎడ్యుకేషనల్ హబ్ పనులు పరిశీలిస్తారు. ఆ తర్వాత అక్కడి నుంచి రోడ్డు మార్గంలో కొడంగల్‌లోని తన నివాసానికి వె ళ్లి ఆ రాత్రి అక్కడే బస చేస్తారు.

సీఎంను కలిసేందుకు కాలినడకన కర్నూలు నుంచి హైదరాబాద్‌కు..!

సీఎం రేవంత్‌రెడ్డిపై తనకున్న అభిమానాన్ని చాటుకునేందుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అభిమాని తాయన్న వినూత్న ప్రయత్నం చేశారు. రేవంత్‌ను కలవాలన్న కోరికతో కర్నూలు నుంచి హైదరాబాద్‌కు కాలినడకన వచ్చారు. కర్నూలు జిల్లాలోని ఆదోనిలో గత నెల 29న పాదయాత్రను ప్రారంభించిన తాయన్న.. 9 రోజుల పాటు ఏకంగా 350 కిలోమీటర్లు నడిచి శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో సీఎం రేవంత్‌ను కలుసుకొని మురిసిపోయారు. ఈ సందర్భంగా తాయన్నను సీఎం శాలువాతో సన్మానించారు.

రాష్ట్రానికి రాహుల్ రాక

ఈ నెల 12, 13, 14 తేదీల్లో ఒక రోజు వచ్చే చాన్స్

'భారత్ సమ్మిట్'లో పాల్గొనేందుకే..!

ప్రజా దీవెన, హైదరాబాద్ : హెచ్ఐసీసీలో ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు జరగనున్న భారత్ సమ్మిట్‌లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొనే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. సదస్సు జరిగే మూడు రోజుల్లో ఏదో ఒక రోజు ఆయన హాజరై కీలక ఉపన్యాసం చేస్తారని వెల్లడించాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో జరగనున్న ఈ సదస్సుకు వంద దేశాలకు చెందిన 450 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ ప్రతినిధుల్లో పారిశ్రామిక వేత్తలతో పాటుగా పలు ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన అగ్ర నాయకులు ఉన్నారు. ఏఐ, డిజిటల్ టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, ఆర్థికాభివృద్ధి, ద్వైపాక్షిక సంబంధాలు, గ్లోబల్ పార్ట్‌నర్‌షిప్ అనే అంశాలపైన ఈ సదస్సులో ప్రధానంగా చర్చించనున్నారు.

'గ్లోబల్ సమ్మిట్' ఏర్పాట్లను పరిశీలించిన ఫ్యూచర్‌సిటీ సీపీ తరుణ్‌జోషి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్‌జోషి ఆదేశించారు. శుక్రవారం ఫ్యూచర్‌సిటీ అథారిటీ కమిషనర్ శశాంకతో కలిసి రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్ఖాన్‌పేట రెవెన్యూ పరిధిలోని స్కిల్ యూనివర్సిటీ, రేడియల్ రోడ్డు పనులు, భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ తరుణ్‌జోషి మాట్లాడుతూ.. సమ్మిట్ ప్రాంగణంలో ట్రాఫిక్‌కు ఇబ్బంది కాకుండా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న రహదారి పనులను త్వరితగతిన చేపట్టాలని అధికారులకు సూచించారు.

త్వరలోనే తుమ్మిడిహెట్టి పనులు ప్రారంభిస్తాం

మహారాష్ట్రను ఒప్పిస్తాం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మిర్యాలగూడ, నవంబరు 6 : మహారాష్ట్రను ఒప్పించి తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని గుమస్తాకాలనీ వద్ద రూ.33 కోట్లతో నిర్మించిన 560 డబుల్ బెడ్‌రూం ఇళ్లను(జ్యోతిరావుపూలే కాలనీ) శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. తమ ఐదేళ్ల పాలన నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో బంగారు కాలంగా నిలిచిపోతుందన్నారు. గత ప్రభుత్వం పూర్తి చేయని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామన్నారు. జిల్లాలోని బస్వాపూర్, ధర్మారెడ్డికాల్వ, పిలాయిపల్లి, మిర్యాలగూడ నియోజకవర్గంలో తోపుచర్ల, కేశవాపూర్, కొండ్రపోలు, దున్నపోతులగండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేసి సాగు నీరు అందిస్తామని చెప్పారు. మండలి చైర్మన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్‌బీసీ పూర్తయితే గ్రావిటీపై నల్లగొండ, నకిరేకల్, తుంగతుర్తి నియోజకవర్గాలకు సాగు, తాగునీరు అందుతుందన్నారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయించాలన్నారు.

ఉమ్మడి పాస్ తగ్గింపు

మెట్రో-ఆర్టీసీ ఉమ్మడి పాస్ ధరలు భారీగా తగ్గింపు

రూ.400 రోజువారీ పాస్ ఇకపై రూ.275కే

ప్రజా దీవెన, హైదరాబాద్ : ప్రజారవాణా సేవలను ప్రజలకు మరింత చేరువ చెయ్యాలనే లక్ష్యంతో అందుబాటులోకి తెచ్చిన మెట్రో–ఆర్టీసీ ఉమ్మడి పాస్ ధరలను రాష్ట్ర ప్రభుత్వం తగ్గించింది. ప్రస్తుతం రూ.400గా ఉన్న రోజువారి ఉమ్మడి ప్రయాణ పాస్ ధరను రూ.275 చేసింది. ఇందులో రూ.200 మెట్రో ప్రయాణానికి, రూ.75 ఆర్టీసీ ప్రయాణానికి కేటాయించారు. ఈ పాస్ తీసుకున్నవారికి ఒక రోజులో మెట్రో రైలులో నాలుగు సింగిల్ జర్నీలకు అనుమతి ఉంటుంది. ఆర్టీసీ బస్సు ప్రయాణాల్లో మాత్రం పరిమితి లేదు. ఇక, ప్రస్తుతం రూ.8500గా ఉన్న నెలవారీ ఉమ్మడి ప్రయాణ పాస్ ధరను ఏకంగా రూ.4000కు తగ్గించారు. ఇందులో రూ.3000 మెట్రో ప్రయాణానికి, రూ.1000 ఆర్టీసీ ప్రయాణానికి కేటాయించారు. ఈ పాస్‌తో మెట్రోలో నెలలో గరిష్ఠంగా 50 సింగిల్ జర్నీలకు అనుమతి ఉంటుంది. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణానికి ఎలాంటి పరిమితులు ఉండవు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ప్రజలకు దీపావళి కానుకగా ప్రభుత్వం ఉమ్మడి పాస్‌ల ధరలను తగ్గించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. నెలవారీ ఉమ్మడి ప్రయాణ పాస్ వినియోగదారులకు 4500 ఆదా అవుతుందని, రోజువారీ ఉమ్మడి పాస్ వినియోగదారులకు రూ.125 ఆదా అవుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన తగ్గింపు ధరలు దీపావళి (ఆదివారం) నుంచే అమల్లోకి వస్తాయని తెలిపారు.

అక్రమాలపై ఆకస్మిక తనిఖీలు

ఎనిమిది రోజుల్లో 370 కేసులు

రైస్‌మిల్లులు, డీలర్లు, రిటైల్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

25 కిలోలే నింపి 26 కిలోల లేబుల్

భారీ ఎత్తున జీఎస్టీ ఎగవేతలు

ప్రజా దీవెన, హైదరాబాద్ : బియ్యానికి కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచుతున్న, తూకాల్లో మోసగిస్తున్న వ్యాపారులపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఉక్కుపాదం మోపింది. ఎన్‌ఫోర్సుమెంట్ టాస్క్‌ఫోర్స్(ఈటీఎఫ్), తూనికలు– కొలతల(లీగల్ మెట్రాలజీ) శాఖ బృందాలు రంగంలోకి దిగాయి. ఈ బృందాలు గత నెల 29 నుంచి ఈ నెల 5 వరకు రాష్ట్రవ్యాప్తంగా రైస్‌మిల్లులు, హోల్‌సేల్ డీలర్లు, రిటైల్ దుకాణాల్లో ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి. మొత్తం 370 కేసులు నమోదు చేశాయి. ఈ వివరాలను పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రజలకు అందుబాటు ధరల్లో బియ్యం అందించేందుకు ఎక్కువగా వినియోగించే రకాలకు ప్రభుత్వం ఇటీవల గరిష్ఠ చిల్లర ధర(ఎమ్మార్పీ) ఖరారు చేసింది. బీపీటీ, కేఎన్ఎం రకాలు కిలో రూ.66, తెలంగాణ సోనా/ఆర్ఎన్ఆర్ రూ.74, జైశ్రీరామ్, హెచ్ఎంటీ రూ.79కి మించి విక్రయించరాదని ఆదేశించింది. మార్కెట్లో పారదర్శకత కోసం ప్రతి 26 కిలోల బస్తాపై ఎమ్మార్పీని తప్పనిసరిగా ముద్రించాలని రైస్ మిల్లర్లు, వ్యాపారులకు ఉత్తర్వులిచ్చింది. వినియోగదారులను మోసగిస్తే ఉపేక్షించేది లేదని కమిషనర్ పలుమార్లు హెచ్చరించారు. అయినా మోసాలు ఆగకపోవడంతో ప్రత్యేక బృందాలను పంపి దాడులు చేయించారు. 1,141 చోట్ల ఈటీఎఫ్.. 1,545 చోట్ల తూనికల శాఖ ఈటీఎఫ్ బృందాలు 1,141 చోట్ల తనిఖీలు చేశాయి. నిబంధనలు పాటించని వారిపై 55 కేసులు పెట్టాయి. మరో 35 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశాయి. తూనికలు– కొలతల శాఖ అధికారులు 1,545 చోట్ల తనిఖీలు నిర్వహించి 280 కేసులు పెట్టారు. బస్తాల్లో 25 కిలోల బియ్యమే నింపి, పైన 26 కిలోల లేబుల్ అతికించి అమ్ముతున్న వ్యాపారులను అధికారులు పట్టుకున్నారు. అసలు ధర కనిపించకుండా దానిపై అధిక ధర స్టిక్కర్లు అంటించిన ఉదంతాలూ వెలుగుచూశాయి. రేషన్(పీడీఎస్) బియ్యం అక్రమ నిల్వలు, జీఎస్టీ, ఎఫ్ఎసఎసఏఐ లైసెన్సులు లేకుండా చేస్తున్న వ్యాపారాలనూ అధికారులు గుర్తించారు.

పదేపదే చేస్తే పీడీ యాక్టు

ధరల దోపిడీ, అక్రమ వ్యాపారం నుంచి ప్రజలను కాపాడటమే లక్ష్యమని స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. రేషన్ బియ్యాన్ని పదేపదే అక్రమంగా నిల్వ చేసే వారిపై, మార్కెట్ ధరలను కృత్రిమంగా పెంచే వారిపై పీడీ యాక్టు ప్రయోగిస్తామని హెచ్చరించారు. తప్పులు పునరావృతం చేసేవారిపై నిత్యావసర సరకుల చట్టం, బీఎన్ఎస కింద కేసులు పెట్టి జైలుకు పంపుతామన్నారు. దాడులు ఈ వారానికే పరిమితం కావని, సాధారణ వినియోగదారుల రక్షణకు రాష్ట్రవ్యాప్తంగా నిరంతర నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ప్రత్యేక దాడులెందుకు

అన్ని ఆహార కేంద్రాల్లో తనిఖీలు చేయండి.. స్వీట్స్ కేసులో హైకోర్టు ఆదేశాలు

బొద్దింకలు, ఇతర లోపాలు ఉండడంతో లైసెన్స్ రద్దు చేశామన్న అధికారులు

ప్రజా దీవెన, హైదరాబాద్ : ఎంపిక చేసుకొని కొన్ని ఆహారపదార్థాల విక్రయ సంస్థలపై మాత్రమే దాడులు ఎందుకు చేస్తున్నారని, అన్ని హోటల్స్, స్వీట్స్ తయారీ కేంద్రాలను ఎందుకు తనిఖీలు చేయడంలేదని వైద్య– ఆరోగ్యశాఖ, ఆహార భద్రత అధికారులను హైకోర్టు ప్రశ్నించింది. కొందరిపై మాత్రమే దాడులు చేస్తుండడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రజారోగ్యం దృష్ట్యా వివక్ష లేకుండా అన్ని వ్యాపార సంస్థలు ఆహార నాణ్యత, పరిశుభ్రత పాటించేలా, చట్టాలు అమలు చేయాలని పేర్కొంది. జి.పుల్లారెడ్డి స్వీట్స్‌కు చెందిన సనత్‌నగర్ తయారీ కేంద్రంలో తనిఖీలు నిర్వహించిన అధికారులు.. సరైన ఆహార భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని పేర్కొంటూ ఫుడ్ లైసెన్స్‌ను సస్పెండ్ చేశారు. ఏకపక్షంగా సస్పెండ్ చేయడం చెల్లదని, అన్ని లోపాలను సవరించుకున్నందున దానిని పునరుద్ధరించాలని కోరుతూ ఆ సంస్థ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై ఇటీవల విచారణ చేపట్టిన జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం.. మరోసారి తనిఖీలు చేపట్టి లోపాలు సవరించుకున్నారో లేదో పరిశీలించాలని అధికారులకు సూచించింది. శుక్రవారం విచారణ సందర్భంగా అధికారులు సమాధానం ఇస్తూ బొద్దింకలు, ఇతర లోపాలు అలాగే ఉన్నట్లు పేర్కొన్నారు. దాంతో లైసెన్స్‌పై సస్పెన్షన్ ఎత్తివేసేందుకు ధర్మాసనం నిరాకరించింది. ఎంపిక చేసుకుని దాడులు చేయకుండా అన్ని కేంద్రాల్లో తనిఖీలు చేపట్టాలని పేర్కొంటూ విచారణను ఈనెల 18కి వాయిదా వేసింది.

పుస్తకాల కొనుగోలు ఒత్తిడిపై చర్యలేవి?

ఎన్సీఈఆర్టీ ముద్రించినవి కాకుండా ఇతర పుస్తకాలు కొనుగోలు చేయాలని విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్న ప్రైవేటు స్కూళ్లపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో వివరించాలని సీబీఎసఈకి జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం ఆదేశాలు జారీచేసింది. తదుపరి విచారణ ఈనెల 12కు వాయిదాపడింది.

పెట్టుబడులకు గ్లోబల్‌హబ్‌గా తెలంగాణ

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

పికో టెక్నాలజీ ప్రారంభోత్సవంలో మంత్రులు దుద్దిళ్ల, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

ప్రజా దీవెన, హైదరాబాద్ : రాష్ట్రాన్ని అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానంగా, ప్రపంచ స్థాయి పారిశ్రామిక సంస్థలకు ఆకర్షణీయమైన కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులను తీసుకురావడంతో పాటు యువత నైపుణ్యానికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ ఫైనాన్షియల్ మార్కెట్ టెక్నాలజీ సొల్యూషన్ సంస్థ 'పికో టెక్నాలజీ ఇండియా' ప్రధాన కార్యాలయాన్ని శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులు తెలంగాణ వైపు చూసేలా రాష్ట్రంలో అనుకూలమైన పారిశ్రామిక వాతావరణాన్ని కల్పిస్తున్నామని పేర్కొన్నారు. "పెట్టుబడిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందిస్తూ పరిశ్రమల స్థాపనకు పూర్తి ప్రోత్సాహం ఇస్తున్నాం. కొత్త సంస్థల రాకతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడమే కాకుండా యువతకు మెరుగైన భవిష్యత్తు లభిస్తుంది." అని వివరించారు. రాష్ట్ర పెట్టుబడుల సామర్థ్యాన్ని అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పేందుకు తాము తీసుకొచ్చిన గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమం కీలక వేదికగా నిలిచిందని చెప్పారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. నూతన ఆవిష్కరణలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానానికి కేంద్రంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రపంచస్థాయి కంపెనీలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను విస్తరించేందుకు ముందుకు రావడం తెలంగాణ అభివృద్ధికి నిదర్శనమని అన్నారు. పికో టెక్నాలజీ వంటి సంస్థలు హైదరాబాద్‌లో తమ ప్రధాన కార్యాలయాలను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.

19 నుంచి ఇండియన్ రోడ్ కాంగ్రెస్ భేటీలు

19 నుంచి 22 వరకు హైదరాబాద్‌లో ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సమావేశాలు నిర్వహించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశాల్లో, దేశవ్యాప్తంగా రహదారుల రంగానికి చెందిన నిపుణులు, ఇంజనీర్లు పాల్గొని కీలక అంశాలపై చర్చించనున్నారని పేర్కొన్నారు.

రైతు కన్నీళ్లకు రేవంత్ ప్రభుత్వమే కారణం

రైతు కన్నీళ్లకు జవాబు చెప్పాలి

ఇది రేవంత్ సర్కార్ తెచ్చిన కరువే

ఎకరాకు రూ. 5 వేల సాయం చేయాలి

పంటల బీమా ఇవ్వాలి

మెదక్ జిల్లా నర్సాపూర్ లో ఎండిన పంటలు చూసి రైతులను ఓదార్చిన బీఆర్ఎస్ నేత హరీష్ రావు



ప్రజా దీవెన, సంగారెడ్డి : తెలంగాణలో ప్రస్తుతం ఉన్నది అతివృష్టి, అనావృష్టి కానేకాదని, ముమ్మా టికీ ఇది 'రేవంత్ వృష్టి' అని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్రరావు విమర్శించారు. నదుల్లో పుష్కలంగా నీళ్లు ఉన్నప్పటికీ ప్రభుత్వం సకాలంలో మోటార్లు నడపకపో వడంతో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని ఆరోపించారు. రైతుల కష్టాలను పట్టించుకోకుండా గ్లోబల్ ఎమ్మిట్లు, ఫ్యూచర్ సిటీపేరుతో వందల కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వానికి రైతులను ఆదుకోవడానికి మాత్రం నిధులు లేవా" అని ప్రశ్నించారు. మెదక్ జిల్లా సర్సాపూర్ నియోజక వర్గంలోని విలిపిచెడ్, హత్నూర మండలాల్లో కరెంటు శోతలు, సాగునీటి కొరతతో ఎండిపోయిన వరి చేలను శుక్రవా రం హరీశ్ రావు పరిశీలించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్లలతో కలిసి రైతులతో మాట్లాడ్ వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశం లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దేవాదుల ప్రాజెక్టులో 10 మోటార్లను 24 గంటలు నడిపితే 60 టీఎంసీల నీటిని ఎత్తిపోయవచ్చని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది మోటార్లను రోజుకు ఎనిమిది గంటలే నడిపి 18 టీఎంసీల నీటిని కూడా ఎత్తలేదని ఆరోపించారు. మిగిలిన గోదావరి జలాలను దిగువకు వదిలేయడంతో ఏపీలో వట్టిపోదు ద్వారా చంద్రబాబు ప్రభుత్వం వాటిని వినియోగించుకుందిన విదుర్శించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలోనూ ఐదు మోటార్లతో 60 టీ ఎంసీలు ఎత్తుకునే అవకాశం ఉన్నప్పటికీ కేవలం 14 టీఎంసీలకే పరిమితమయ్యారని అన్నారు. దేవాదుల, కల్వకుర్తి ప్రాజెక్టుల నిర్వహణపై ప్రభుత్వం శ్వేతపత్రం స్వీకా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపో యినట్లు అఖిలపక్ష సమావేశంలో ప్రభుత్వమే అంగీకరిం బిందని, అయినప్పటికీ రైతులను ఆదుకునే అంశంపై క్యాబినెట్లో చర్చించకపోవడం దారుణమన్నారు. గ్లోబల్ ఎమ్మిట్కు వందల కోట్లు ఖర్చు చేసేందుకు. ఫ్యూచర్ సిటీ, మూసీ సుందరీకరణకు లక్షల కోట్లు వెచ్చించేందుకు నిధులు ఉన్నాయని, పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చేందుకు మాత్రం డబ్బులు లేదా అని ప్రశ్నించారు. మహాం ష్ట కర్ణ ఒక తరహాలో పంట నష్టపోయిన రైతులకు తక్షణమే ఎకరానికి రూ.5 వేల చొప్పున కరువు సాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో పంటల బీమా అమలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, బడ్జెట్లో రూ.1,0000 కోట్లు కేటాయించినట్లు ప్రకటించినప్పటికీ మూడేళ్లుగా అమలు చేయలేదని నిమర్శించారు. పంటల బీమా అమల్లో ఉంటే పంటలు నష్టపో యిన రైతులకు పరిహారం అందేద న్నారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన రైతుబీమా పథకానికి ప్రీమి యం చెల్లించకుండా నిలిపివేశా రని, ఇందిరమ్మ బీమా అమలును కూడా వాయిదా వేస్తూ నవంబర్ 19 నుంచి కొత్తగా దరఖాస్తులు స్వీకరిస్తామని ప్రకటించడం విడ్డూరమన్నారు.

30లక్షల దరఖాస్తులు వచ్చినా..

రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆరు లక్షల మంది యువతకు రుణాలు ఇస్తామని చెప్పి 30 లక్షల దరఖాస్తులు స్వీకరించినా ఇప్పటివరకు అబ్దిదారులకు ప్రయోజనం కల్పించలేదని ఆరోపించారు. వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కూడా అమలుకు నోచుకోలేదన్నారు. పెన్షన్ల కోసం పలుమార్లు చరఖాస్తులు చేసుకున్నా వృద్ధులకు ఎదురుచూపులే మిగిలాయని పేర్కొన్నారు. రైతుబందు నిధులు ఖాతాల్లో జమయ్యాయని ముఖ్యమంత్రి పేరుతో రైతులకు నకిలీ సందేశాలు వస్తున్నా యని, వాటిని నమ్మి బ్యాంకులకు వెళ్తున్న రైతులకు నిరాశ ఎదురవుతోందన్నారు. ఈ ఫేక్ మెసేజ్ల వెనుక ఉన్నవారిని గుర్తించి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే 30 శాతం వరి కోతకు వచ్చి కల్లాల్లోకి చేరిందని, అకాల వర్షాలతో పలు జిల్లాల్లో ధాన్యం తడిసి రైతులు నష్టపోయారని తెలిపాడు. నర్సాపూర్ నియోజ కవర్గంలోనే 15,910 మంది రైతులకు రుణమాఫీ కాలేదని హరీశ్ రావు తెలిపారు. రుణమాపీ కాక బ్యాంకులు కొత్త రుణాలు ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

మరమ్మతుల పేరుతో నీటి వృథా....

ఎన్ముడి మెదక్ జిల్లా జీవనాధారమైన సింగూరు ప్రాజెక్టులో 20 టీఎంసీల నీరు ఉన్నప్పటికీ రిపేర్ల పేరుతో ప్ర భుత్వం ఖాళీ చేసిందని, నేటికీ పనులు పూర్తిచేయకుండా నీటిని నింపలేదని విమర్శించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో కేవలం రెండు టీఎంసీల నీరు మాత్రమే మిగిలిందని తెలిపారు. సింగూరులో నీరు నిల్వ ఉండి ఉంటే నర్సాపూర్, చిలిపిచెడ్, హత్నూర, సంగారెడ్డి, జోగిపేట ప్రాంతాల్లో పంటలు ఎండిపోయేవి కావని అన్నారు. అంతేగాకుండా సంగారెడ్డి, మెదక్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని వందలాది గ్రామాలకు తాగునీటి సమస్య ఏర్పడిందన్నా రు. నారాయణఖేడ్లో మూడు రోజులకో సారి, జహీరాబా ద్లో రోజు విడిచి రోజు నీటి సరఫరా జరుగుతోందని పేర్కొన్నారు. ప్రజలు తాగునీటి కోసం ట్యాంకర్ల, తెచ్చుకుంటే సీజ్ చేస్తున్నారని, రైతులు బోర్లు వేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారని హరీశ్రావు ఆరోపించారు. మరోవైపు యూబీ నిజాం బ్రూవరీస్, కార్ల్స్ బర్గ్, క్రౌన్ బీర్, లయన్స్ ఆల్కహాల్, చార్మినార్ బ్రూవరీస్, గణపతి షుగర్స్ వంటి పరిశ్రమలకు పైపులైన్లు, ట్యాంకర్ల ద్వారా పెద్దఎత్తున నీటిని సరఫరా చేస్తున్నారని విమర్శించారు. మంజీరా నదిలో" పరిశ్రమలు అక్రమంగా బోర్లు వేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. బీరు కంపెనీలకు నీటి సరఫరా నిలిపివేసి, మలజీం లో అక్రము బోర్లను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. సింగూరులో మిగిలిన రెండు టీఎంసీల నీటిని కాపాడి, ప్రత్యేక నిధులు కేటాయించి నాలుగు జిల్లాల ప్రజలకు రానున్న ఎనిమిది నెలల పాటు తాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఆశాలు, ఎన్‌హెచ్‌ఎమ్ ఉద్యోగులకు.. 20 లక్షల ప్రమాద బీమా!

సహజ మరణానికి 2 లక్షల బీమా సౌకర్యం..

ఆశా, ఎన్‌హెచ్‌ఎమ్ ఉద్యోగ సంఘాలతో మంత్రి రాజనర్సింహ చర్చలు

బీమా సౌకర్యం కల్పించేందుకు అంగీకారం

27,130 మంది ఆశాలు, 18 వేలమంది ఎన్‌హెచ్‌ఎమ్‌లకు ప్రయోజనం

బీమాపై ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంకులతో ప్రభుత్వం చర్చలు

వచ్చే ఏడాది జనవరి నుంచి బీమా అమలుచేయాలని యోచన

ఆశాలకు వేతనం రూ.18 వేలకు పెంచాలి: ఆశా యూనియన్ అధ్యక్షురాలు మైముద

ప్రజా దీవెన, హైదరాబాద్ : రాష్ట్రంలోని అక్రిడేటెడ్ సోషల్ హెల్త్ యాక్టివిస్ట్ (ఆశా వర్కర్స్)లు, జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎమ్) ఉద్యోగులకు రూ.20 లక్షల ప్రమాద బీమా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే సహజ మరణాలకు సైతం రూ.2 లక్షల బీమా కల్పించాలని నిర్ణయించింది. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆ శాఖ ఉన్నతాధికారులతో శుక్రవారం సమావేశమై ఈ అంశంపై చర్చించారు. ఆశా, ఎన్‌హెచ్‌ఎమ్ సంఘాల ప్రతినిధులతో కూడా మంత్రి చర్చలు జరిపారు. తమకు ప్రమాద బీమా కల్పించాలని ఆశా వర్కర్లు చాలాకాలంగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ డిమాండ్‌తో పలుమార్లు ఆందోళన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. రాష్ట్రంలో 27,130 మంది ఆశా కార్యకర్తలున్నారు. ఎన్‌హెచ్‌ఎమ్ కింద సుమారు 18 వేల మంది వివిధ క్యాడర్లలో పనిచేస్తున్నారు. శాశ్వత ఉద్యోగులు కాకపోవడంతో వీరికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే ఆరోగ్య బీమా, ఇతర సదుపాయాలు అందడం లేదు. విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదాలకు గురైతే వీరికి ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందటం లేదు. ప్రమాదాల్లో మరణిస్తే వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని వారికి ముందుగా ప్రమాద బీమా కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం లీడ్ బ్యాంకులైన ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంకుల ప్రతినిధులతో శుక్రవారం చర్చలు జరిపింది. ఎస్‌బీఐలో 18 వేలమంది ఆశాలకు పొదుపు ఖాతాలున్నాయి. యూబీఐలో 5 వేలున్నాయి. మిగతావి వేర్వేరు బ్యాంకుల్లో ఉన్నాయి. మొత్తం ఆశాలు, ఎన్‌హెచ్‌ఎమ్‌ల వేతన ఖాతాలను ఈ రెండు బ్యాంకుల్లో ఏర్పాటుచేయనున్నారు. అందుకు ప్రతిగా వారికి ఆ రెండు బ్యాంకులు రూ.20 లక్షల ప్రమాద బీమా, రూ.2 లక్షల జనరల్ బీమా సౌకర్యాన్ని కల్పిస్తాయి. ఈ మేరకు బ్యాంకులు అంగీకరించాయని వైద్యశాఖ వర్గాలు తెలిపాయి.

180 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు..

ప్రస్తుతం ఆశా కార్యకర్తలకు ప్రసూతి సెలవులు 120 రోజులే ఇస్తున్నారు. ఆ సెలవు కాలంలో వేతనం కూడా ఇవ్వటం లేదు. దీంతో వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని వారు చాలాకాలంగా డిమాండ్ చేస్తున్నారు. ఆ డిమాండ్‌పై సర్కారు సానుకూలంగా స్పందించింది. 180 రోజులపాటు వేతనంతో కూడిన సెలవులు ఇచ్చేందుకు అంగీకరించింది. రెండు కాన్పుల వరకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని నిర్ణయించింది. అయితే, ఈహెచ్ఎస పరిధిలోకి తీసుకురావాలన్న ఆశా, ఎన్‌హెచ్ఎంల డిమాండ్‌పై ప్రభుత్వం ఎటువంటి హామీ ఇవ్వలేదని తెలిసింది.

జనవరి నుంచి అమలు..

ఆశాలు, ఎన్‌హెచ్‌ఎమ్ ఉద్యోగులకు ప్రమాద బీమా సౌకర్యాన్ని వచ్చే ఏడాది జనవరి నుంచి వర్తింపజేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకు సంబంధించిన మార్గద ర్శకాలు జనవరిలోగా ఖరారు చేయనుంది. బీమాతోపాటు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులకు ఆర్థికశాఖ అనుమ తి ఇవ్వాల్సి ఉంటుంది. అందుకు రెండుమూడు నెలల సమయం పడుతుందని వైద్యశాఖ వర్గాలు తెలిపాయి.

కర్రెగుట్టల్లో మావోయిస్టు డంప్ కలకలం

అందులో 711 బీజీఎల్ షెల్స్..

స్వాధీనం చేసుకున్న భద్రతా దళాలు



చర్ల, నవంబరు 6 : కర్రెగుట్టల్లో మావోయిస్టులు దాచిపెట్టిన భారీ ఆయుధాల డంప్‌ను భద్రతా బలగాలు గుర్తించాయి. ఆ డంప్‌లో ఉన్న 711 బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్ (బీజీఎల్) షెల్స్‌ను బీజాపూర్ జిల్లాకు చెందిన కోబ్రా, సీఆర్‌పీఎఫ్ దళాలు శుక్రవారం స్వాధీనం చేసుకున్నాయి. బస్తర్ అడవుల్లో మావోయిస్టు పార్టీ దాచిపెట్టిన డంప్‌లను కొద్దిరోజులుగా కేంద్ర బలగాలు గుర్తిస్తున్నాయి. ఈ క్రమంలోనే కర్రెగుట్ట అడవుల్లోని ఈ డంప్ గురించి బీజాపూర్ పోలీసులకు సమాచారం అందింది. దాంతో అడవుల్లో కూంబింగ్ చేపట్టగా.. తెలంగాణలోని ములుగు జిల్లా తడపల గ్రామానికి కిలోమీటర్ దూరంలో భూమిలో పాతి పెట్టిన డంప్‌ను బలగాలు గుర్తించాయి. అనంతరం బాంబ్‌స్క్వాడ్ సహాయంతో ఆ డంప్‌ను బయటకు తీయగా అందులో సుమారు 711 బీజీఎల్ షెల్స్ బయటపడ్డాయి. అనంతరం ఆ షెల్స్‌ను సమీపంలోని తడపల బేస్ క్యాంప్‌కు తరలించారు. కాగా, ఇంత భారీ మొత్తంలో బీజీఎల్ షెల్స్‌ను బలగాలు స్వాధీనం చేసుకోవడం ఇదే మొదటిసారి. ఇలాంటి డంపులు అడవుల్లో చాలా ఉన్నాయని వాటిని కూడా వెలికితీస్తామని బీజాపూర్ పోలీసులు తెలిపారు. అడవుల్లో మావోయిస్టులు పాతిపెట్టిన మందుపాతర్లు (ఐఈడీ) ఉన్నాయని, కర్రెగుట్టల్లోకి స్థానికులు, పర్యాటకులు ఎవ్వరూ వెళ్లొద్దని హెచ్చరించారు. ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి మందుపాతర్లను బయటకు తీస్తామని పేర్కొన్నారు.

చొరబాటుదారుల కోసమే రాహుల్ యాత్రలు

అక్రమ వలసదారుల్ని దేశం నుంచి తప్పించాల్సిందే!

ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో 65కు పైగా స్థానాలు గెలవాలి

డెహ్రాడూన్ బహిరంగ సభలో అమిత్ షా పిలుపు

ఉత్తరాఖండ్ రాష్ట్ర అవతరణ వేడుకల్లో పాల్గొన్న హోంమంత్రి

రూ.1,475 కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన

డెహ్రాడూన్: రాహుల్ గాంధీ చేపట్టిన ఓటు 'బచావో యాత్ర వాస్తవానికి చొరబాటుదారులను కాపాడే యాత్రగా మారిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శించారు. ఓటర్ల జాబితాల నుంచి, దేశం నుంచి అక్రమ వలసదారులను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. అక్రమ ప్రార్థనా స్థలాలు. మదర్సాల తొలగింపుపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారని.. హల్ద్వానీలో 29 ఎకరాల భూమికి సంబంధించిన అక్రమణల తొలగింపు అంశాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ముస్లిం యూనివర్సిటీ ఏర్పాటు గురించి మాట్లాడుతున్నదని, బీజేపీ మాత్రం ప్రభుత్వ భూములను ఆక్రమణల ల నుంచి నుంచి క్రమణల నుంచి విముక్తం చేస్తోందని చెప్పారు. ఉత్తరాఖండ్ వరుసగా మూడోసారి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది ప్రారంభంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70 స్థానాలకు గాను 65కు పైగా సీట్లు సాధించాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. ఉత్తరా ఇం 26వ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా డెహ్రాడూన్లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలవాలని, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఉత్తరాఖండ్ లో పర్యాటక రంగం 380 శాతం వృద్ధి. సాధించిందని.. గతంలో మనీ ఆర్డర్ ఆర్థిక వ్యవస్థగా ఉన్న రాష్ట్రాన్ని పారిశ్రా మిక ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు ప్రభుత్వం. చర్యలు తీసుకుంటోందన్నారు. వల ఎలను అరికట్టడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంచేందుకు కృషి చేస్తున్నట్లు వివరించా రు. దేవభూమి ఉత్తరాజంటను దేశ సాంస్క తిక రాజధానిగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. సరిహద్దు భద్రత విషయంలోనూ కేంద్ర విషయంలోనూ కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టిందని, సర్జికల్ సైక్స్, వైమానిక దాడులు, ఆపరేషన్ సిందూర్ ద్వారా దేశ రక్షణ సామర్థ్యాన్ని చాటిందని పేర్కొన్నారు. వైబ్రంట్ విలేజ్ కార్య క్రమం కింద 51 సరిహద్దు గ్రామాల్లో రూ.270 కోట్ల విలువైన అభివ అభివృద్ధి పనులు చేప డుతు న్నట్లు వెల్లడిం వెల్లడించారు. ఈ సందర్భంగా రూ.1,175 కోట్ల విలువైన 63 అభివృద్ధి ప్రాజెక్టులను అమిత్ షా ప్రారంభం, శంకుస్థాపన చేశారు

వీడియోకాన్ మాజీ ప్రమోటర్.. వేణుగోపాల్ ధూత్ దివాలా

బ్యాంకులకు రూ.12,668 కోట్లు బకాయిపడిన వేణుగోపాల్

ముంబై: వీడియోకాన్ ఇండస్ట్రీస్ మాజీ ప్రమోటర్, ప్రముఖ పారిశ్రామికవేత్త వేణుగోపాల్ నందలాల్ ధూత్ దివాలా తీసినట్లు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్సీఎల్టీ) ముంబై బెంచ్ ప్రకటించింది. ఎస్బీఐ నేతృత్వంలోని బ్యాంకుల కన్సార్టియం నుంచి వీడియోకాన్ సంస్థ తీసుకున్న రుణాలకు వేణుగోపాల్ వ్యక్తిగత పూచీకత్తు ఇచ్చారు. రుణాలను ఆ సంస్థ తిరిగి చెల్లించటంలో విఫలం కావటంతో అసలు రుణం, వడ్డీ, పెనాల్టీలు కలిపి ఈ ఏడాది సెప్టెంబరు 30వ తేదీ నాటికి రూ.12,668.06 కోట్లకు చేరాయి. దీంతో వేణుగోపాల్ను దివాలా తీసినట్లు ప్రకటించి, ఆయన ఆస్తులను స్వాధీనం చేసుకొని, వాటి ద్వారా తమ అప్పులు చెల్లించాలని ఎన్సీఎల్టీలో ఎస్బీఐ పిటిషన్ దాఖలు చేసింది. విచారించిన వినయ్గోయల్(జ్యుడీషియల్ సభ్యుడు), చరణ్జీత్ సింగ్ గులాటీ(టెక్నికల్ సభ్యుడు)లతో కూడిన బెంచ్ గురువారం ఈ ఆదేశాలిచ్చింది. దివాలా పరిష్కార ట్రస్టీగా ఆశిష్ నారాయణ్ను నియమించింది. తన ఆస్తులకు సంబంధించిన పూర్తి వివరాలను ఏడు రోజుల్లోగా ట్రస్టీకి అప్పగించాలని వేణుగోపాల్ను ఆదేశించింది. అనంతరం రుణదాతలతో చర్చించి 90 రోజుల్లోగా ప్రాథమిక నివేదిక సమర్పించాలని ట్రస్టీకి సూచించింది. ఈ వివాదం 2018 నుంచి నడుస్తోంది. వీడియోకాన్ సంస్థ రుణాలు తిరిగి చెల్లించకపోవటంతో 2018 ఫిబ్రవరిలో వేణుగోపాల్కు ఎస్బీఐ కన్సార్టియం నోటీసులిచ్చింది

లా కోర్సులకు వయోపరిమితి తొలగింపు

న్యూఢిల్లీ: న్యాయ విద్య అభ్యసించాలనుకునే వారికి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) తీపికబురు అందించింది. మూడేళ్లు, ఐదేళ్ల ఎల్ఎల్బీ కోర్సుల్లో విధించిన గరిష్ఠ వయోపరిమితిని ఎత్తివేసింది. ఇకపై వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా ఈ కోర్సుల్లో చేరవచ్చు. ఈ విషయాన్ని బీసీఐ శుక్రవారం సుప్రీంకోర్టుకు వెల్లడించింది. గతంలో ఐదేళ్ల ఎల్ఎల్బీ కోర్సుకు 20 ఏళ్లు, మూడేళ్ల కోర్సుకు 45 ఏళ్ల గరిష్ఠ వయోపరిమితిని బీసీఐ నిర్దేశించింది. దీనిని సవాల్ చేస్తూ రిషబ్ దుగ్గల్ అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్పై విచారణ సందర్భంగా వయోపరిమితి అమలుపై 2017లో సుప్రీంకోర్టు స్టే విధించింది. తాజాగా బీసీఐ జనరల్ కౌన్సిల్ వయోపరిమితిని ఉపసంహరించుకోవాలని నిర్ణయించినట్లు ఆ సంస్థ తరఫు న్యాయవాది రాధికా గౌతమ్ ధర్మాసనానికి తెలిపారు. దీంతో సుప్రీంకోర్టు పిటిషన్పై విచారణ ముగించింది.

అత్తారింటిపై పగతో ఏడుగురి హత్య

ఇంటికి పిలిచి రుబ్బురోలుతో కొట్టి చంపిన ఓ క్యాబ్ డ్రైవర్.. బెంగళూరులో ఘటన

బెంగళూరు: అతనో క్యాబ్ డ్రైవర్...పెళ్లయి 20ఏళ్లైంది. తరచూ భార్యతో గొడవ పడడంతో ఆమె అలిగి పుట్టింటికి వెళ్లేది. అక్కడ తల్లి, ఇద్దరు సోదరులు ఆమెకు మద్దతుగా నిలిచేవారు. దీంతో తమ కాపురం నాశనం కావడానికి తన భార్య కుటుంబమే కారణమని ఆ క్యాబ్ డ్రైవర్ రగిలిపోయాడు. ఉన్మాదిగా మారి.. భార్యతో సహా ఆమె కుటుంబంలోని ఏడుగురిని ఒకరి తర్వాత ఒకరిని ఇంటికి పిలిచి అత్యంత కిరాతకంగా హతమార్చాడు. ఆపై వారి మృతదేహాలను మాయం చేశాడు. బెంగళూరులో ఈ దారుణం వెలుగుచూసింది. నగర పోలీస్ కమిషనర్ సీమంత్కుమార్ సింగ్ ఈ హత్యల వివరాలను శుక్రవారం మీడియాకు వివరించారు. బెంగళూరు శ్రీరాంపురకు చెందిన క్యాబ్ డ్రైవర్ ఇందుశేఖర్ చేతిలో ఆయన భార్య సునీత(45), అత్త రూపవతి(65), బావమరిది శివకుమార్, ఆయన భార్య దివ్య(30), మరో బావమరిది శంకర్, ఆయన భార్య నళిని(29), వీరి కుమారుడు పునీత్(7) హత్యకు గురయ్యారని తెలిపారు. శంకర్, నళిని దంపతుల 14 ఏళ్ల మరో కుమారుడిని కూడా హత్యచేసేందుకు సిద్ధమయ్యాడని, ఈలోగా అదుపులోకి తీసుకున్నామని చెప్పారు.

పార్టీ చేసుకుందామని బామ్మర్దుల హత్య

అత్తారింట్లో ఉన్న భార్యను 'మాట్లాడుకుందాం రా..' అని అక్టోబరు 17న ఇంటికి పిలిచాడు. అక్కడ ఆమెను రుబ్బురోలుతో కొట్టి చంపేసి.. మృతదేహాన్ని నందిహిల్స్లో పడేశాడు. భార్య విహార యాత్రకు వెళ్లిందని అందరితో నమ్మబలికాడు. ఆమె ఫోన్ స్విచాఫ్ రావడంతో తల్లి రూపవతి శ్రీరాంపుర పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఓ వైపు ఈ దర్యాప్తు జరుగుతుండగానే బావమరుదులు శివకుమార్, శంకర్లను పార్టీ చేసుకుందామని ఇంటికి పిలిచి వారిని కూడా ఇందుశేఖర్ రుబ్బురోలుతో కొట్టి చంపేశాడు. తర్వాత వారిద్దరిని వెతుకుదామంటూ శివకుమార్, శంకర్ భార్యలను ఇంటికి పిలిచి హత్యచేశాడు. చివరగా అత్త రూపవతిని, శంకర్ కుమారుడు పునీత్ను ఇదే తరహాలో చంపేశాడు. సునీత అదృశ్యం కేసులో దర్యాప్తు చేస్తున్న పోలీసులకు ఇందుశేఖర్ రోజుకోమాట చెప్పేవాడు. దీంతో అతన్ని అదుపులోకి తీసుకుని విచారించగా.. ఏడు హత్యలు వెలుగులోకి వచ్చాయి.

సర్ సరిదిద్దుబాటు

మళ్లీ ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణకు ఈసీ ఏర్పాట్లు

తెలంగాణ, ఏపీ సహా 7 రాష్ట్రాల్లో ప్రక్రియ



న్యూఢిల్లీ : 'సర్' ప్రక్రియలో భాగంగా ముసాయిదా జాబితాలో పేర్లు గల్లంతైన ఓటర్లకు కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) మరో అవకాశం ఇచ్చింది. ఎన్యుమరేషన్ ఫారాలు అందక 'గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం, డూప్లికేట్ (ఏఎవన్డీడీ)' కేటగిరీ కింద నమోదై.. ముసాయిదాలో పేర్లు లేని ఓటర్ల నుంచి ఎన్యుమరేషన్ ఫారాలను స్వీకరించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. సదరు ఓటర్లకు వాట్సాప్, ఈ-మెయిల్తోపాటు బీఎల్వోల ద్వారా నేరుగా ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయనుంది. ఓటర్లు ఆ ఫారాలను నింపి 'ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్(ఈఆర్వో), అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఏఈఆర్వో)'లకు సమర్పించవచ్చు. అయితే ఈ ఓటర్లు అదే చిరునామాలో ఉంటే.. ఇంతకు ముందు ఎన్యుమరేషన్ ఫారాలు ఎందుకు ఇవ్వలేదో డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. చిరునామా మారిన, వలస వెళ్లినవారు సంబంధిత చిరునామాకు సంబంధించిన ఆధారాలను సమర్పించాలి. 'ఏవన్సడీడీ' కేటగిరీలోని ఓటర్లు పేర్లు నమోదు చేసుకునే ప్రక్రియకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఢిల్లీ, హరియాణా, జార్ఖండ్, నాగాలాండ్ రాష్ట్రాల ఎన్నికల ప్రధానాధికారుల(సీఈవోల)కు ఆదేశాలు జారీ చేసింది. అర్హులైన ఓటర్లు తుది జాబితాలో పేరు చేర్చుకునేలా ప్రచారం కల్పించాలని, పర్యవేక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని పేర్కొంది.

గల్లంతైన ఓటర్లను చేర్చే ప్రక్రియ ఇదీ..

ఏవన్సడీడీ కేటగిరీలో నమోదైన ఓటర్ల వివరాలను పోలింగ్ కేంద్రాల వారీగా మళ్లీ ప్రదర్శిస్తారు. సీఈవో అధికారిక వెబ్సైట్లో కూడా సదరు ఓటర్లకు సంబంధించి.. పేరు చేర్చకపోవడానికి కారణాలను పేర్కొంటూ వివరాలను అందుబాటులో ఉంచుతారు. జిల్లాల ఎన్నికల అధికారులు, ఈఆర్వోలు ఈసీఐ నెట్ డ్యాష్ బోర్డ్ ద్వారా ఎన్యుమరేషన్ ఫారాలను కొత్తగా జనరేట్ చేస్తారు. బూత్స్థాయి అధికారులు(బీఎల్వోలు) గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బీఎల్ఏలతో సమన్వయం చేసుకుంటూ.. సదరు ఓటర్లను సంప్రదించి, ఇంటింటి విచారణ చేపడతారు. ఫోన్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ అనుసంధానమై ఉన్నవారికి వాట్సాప్, ఈ-మెయిల్ ద్వారా ఫారాలను పంపుతారు. ఓటర్లు కూడా తమ పాత ఎపిక్ నంబర్ ఆధారంగా ఈసీఐ వెబ్సైట్, ఈసీఐనెట్ యాప్ ద్వారా ఎన్యుమరేషన్ ఫారాలను డౌన్లోడ్ చేసుకుని పూరించవచ్చు. ఓటర్లు సమర్పించిన ఫారాలను ఈఆర్వోలు నిబంధనల ప్రకారం నిశితంగా పరిశీలిస్తారు. అర్హత కలిగిన ఓటర్లకు గతంలో ఉన్న ఎపిక్ నంబర్నే తిరిగి కేటాయించి, 'సర్' తుది ఓటర్ల జాబితాలో చేరుస్తారు. 'సర్' ప్రక్రియలో ఇప్పటికే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకున్నవారు ఎన్యుమరేషన్ ఫారం ఇవ్వాల్సిన పనిలేదు.

చిరునామా మారకుంటే డిక్లరేషన్!

ఇప్పటివరకు చిరునామా మారని ఓటర్లకు, అదే రాష్ట్రంలో వేరే ప్రాంతానికి మారిన ఓటర్లకు ఈసీ వేర్వేరు విధానాలను నిర్దేశించింది. ఒకే చిరునామాలో నివసిస్తున్న ఓటర్లు తాము నింపిన ఎన్యుమరేషన్ ఫారంతోపాటు గతంలో ఎందుకు ఫారం ఇవ్వలేకపోయామో వివరిస్తూ డిక్లరేషన్ను జత చేయాలి. దీన్ని ఈఆర్వో, ఏఈఆర్వో లేదా బీఎల్వోకు నేరుగా, కుటుంబసభ్యుల ద్వారా ఇవ్వవచ్చు. ఈసీఐనెట్లో ఈ-సైన్ ద్వారా ఆన్లైన్లోనూ సమర్పించవచ్చు. అదే రాష్ట్రంలో ఇతర నియోజకవర్గాలకు మారిన ఓటర్లు డిక్లరేషన్ ఇవ్వాల్సిన పనిలేదు. వారు ఫారంతోపాటు కొత్త చిరునామా ఆధారాలను కొత్త నియోజకవర్గ ఈఆర్వో, ఏఈఆర్వో లేదా స్థానిక బీఎల్వోకు సమర్పించాలి. ఎటువంటి చిరునామా ఆధారాలు లేని నిరాశ్రయుల విషయంలో బీఎల్వో క్షేత్రస్థాయి ధ్రువీకరణ నివేదికనే నివాస రుజువుగా పరిగణించనున్నారు. కాగా, ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలంగాణ సీఈవో సుదర్శన్రెడ్డి ఓ ప్రకటనలో ప్రజలను కోరారు. జాబితాల్లో పేర్లు లేని ఓటర్లు ఎన్నికల అధికారులకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించాలని సూచించారు. ఈనెల 21 వరకు ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు.

నేటి నుంచి రెండో దశ సీజేపీ నిరసనలు

కొచ్చి నిరసనల్లో పాల్గొనాలని దీపక్కే పిలుపు

తాత్కాలిక విరామం తర్వాత మళ్లీ కార్యాచరణ



కొచ్చి: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎన్ఐఆర్)కు వ్యతిరేకం గా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ని మరోసారి ఆందోళన బాట పట్టింది. కేరళలోని కొచ్చిలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించింది. శనివారం సాయంత్రం 4 గంటలకు రాజేంద్ర మైదాన్లో జరిగే ఈ నిరసనలో పాల్గొనాలని పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీపక్కే మద్దతుదారులకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.. ఎస్ఐఆర్ను రద్దు చేయాలి అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కొన్ని నెలలుగా దేశవ్యాప్తంగా వివిధ అంశాలపై సీజేపీ నిరసనలు నిర్వహిస్తోంది. నీట్ పరీక్షలో అక్రమాలు జరిగాయంటూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని తొలుత డిమాండ్ చేసింది. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, ఇతర సమస్యలపై ఆగస్టులో స్కూల్ కీక్ కరో పేరుతో దేశవ్యాప్త ప్రచారాన్ని చేపట్టింది. సెప్టెంబర్ చివరి నుంచి ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా చేసుకుని ఎస్వీఆర్పై ఆందోళనలు ప్రారంభించింది. ఈ ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయంటూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. అక్టోబర్ 13న ఢిల్లీలోని జంతంమంతర్ వద్ద నిర్వహించిన నిరసన సందర్భంగా సీజేపీ సహ కన్వీనర్లు సౌరవ్ దాస్, ఆశుతోషి రంకా అరెస్టయ్యారు. నిరసన ప్రదేశంగా గుర్తింపును కోల్పోయిన ప్రాంతంలోకి వెళ్లి జాతీయ జెండాను ఎగురవేయడంపై వారిపై కేసులు నమోదయ్యాయి. అక్టోబర్ 16న అభిజిత్ దీపక్కేను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో దసరా సందర్భంగా విడుదల చేసిన వీడియో సందేశంలో మద్దతుదారులు కుటుంబాలతో సమయం గడిపేందుకు అందోళనకు తాత్కాలిక విరామం తీసుకుంటున్నట్లు దీపక్కే ప్రకటించారు. తాజాగా కొచ్చిలో నిరసనకు పిలుపునివ్వడంతో సీజేపీ మళ్లీ ఉద్యమ కార్యాచరణను ప్రారంభించినట్లయింది. ఎస్వీఆర్ రద్దు డిమాండే ఈ ఆందోళనలో ప్రధాన అంశంగా ఉండనుంది.

ఆరురకాల బియ్యాలపై కేంద్రం ఆంక్షలు

వ్యాపారులు, మిల్లర్లకు కేంద్రం ఆదేశం.. ప్రతి శుక్రవారం ఆన్లైన్లో లెక్కలు

తెలంగాణ, ఏపీ సహా ఐదు దక్షిణాది రాష్ట్రాలకు నిల్వ పరిమితులపై అధికారం

2027 జనవరి 31 వరకు అమల్లో



న్యూఢిల్లీ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా ఐదు దక్షిణాది రాష్ట్రాల్లో వరి ధాన్యం, బియ్యంపై నిల్వ పరిమితులు విధించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రుతుపవనాల లోటు, అసమాన వర్షాలతో బియ్యం ధరలు పెరుగుతున్నాయి. అక్రమ నిల్వలను అడ్డుకునేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా వ్యాపారులు, టోకు, చిల్లర వర్తకులు, పెద్ద రిటైల్ చైన్లు, ప్రాసెసర్లు, మిల్లర్లు తమ వద్ద ఉన్న బియ్యం, వరి ధాన్యం నిల్వలను తప్పనిసరిగా వెల్లడించాలని కూడా ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం బియ్యం నిల్వలను ఆరు విభాగాలుగా వెల్లడించాలి: అవి బాస్మతి బియ్యం, బాస్మతియేతర ప్రీమియం బియ్యం, బాస్మతియేతర సాధారణ బియ్యం, ఉప్పుడు బియ్యం (పార్బాయిల్డ్), నూకలు. నిల్వలు ఉన్న ప్రతి సంస్థ ప్రతి శుక్రవారం ఆహార నిల్వల పోర్టల్ ((foodstock.dfpd.gov.in))లో వివరాలు నమోదు చేయాలి.

రాష్ట్రాల ఉత్తర్వులతోనే అమలు

నవంబరు 6 తేదీతో కేంద్రం ప్రత్యేక లేఖ పంపింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ ప్రభుత్వాలు కంట్రోల్ ఆర్డర్ల ద్వారా వరి, బియ్యంపై నిల్వ పరిమితులు విధించుకోవచ్చని ఆ లేఖలో సమ్మతి తెలిపింది. ఈ పరిమితులు 2027 జనవరి 31 వరకు అమల్లో ఉంటాయి. ఎవరి వద్ద ఎంత నిల్వ ఉండొచ్చో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసే ఉత్తర్వుల్లో ఖరారవుతుంది. తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఉత్తర్వులు ఇచ్చిన తర్వాతే ఇక్కడ పరిమితులు అమల్లోకి వస్తాయి. అమలును కేంద్రం, రాష్ట్రాలు కలిసి పర్యవేక్షిస్తాయి.

సోనా మసూరి సెగ

ప్రీమియం దక్షిణాది రకాల ధరలు మిగతా రకాల కంటే ఎక్కువగా పెరిగాయి. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా వినియోగించే సోనా మసూరి టోకు ధర నెల క్రితం కిలో రూ.50 ఉండేది. ఇప్పుడు రూ.65-70 పలుకుతోందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. జైశ్రీరాం, హెచ్ఎంటీ లాంటి రకాలను తెలంగాణలో రూ.90 నుంచి వంద వరకు అమ్ముతున్నారు. వర్షాభావం, అసమాన వర్షాలే బియ్యం ధరలు బాగా పెరగడానికి కారణమని అంటున్నారు. ఆ ప్రభావం ముఖ్యంగా ప్రీమియం బాస్మతియేతర రకాలపై పడిందని, పలు మార్కెట్లలో వరి ధాన్యం ధరలు కూడా పెరిగాయని చెబుతున్నారు.

సంక్షోభం కాదు.. కొన్ని ప్రాంతాలకే ఒత్తిడి

పరిస్థితి దేశవ్యాప్త సంక్షోభం కాదని నిపుణులు అంటున్నారు. ప్రభుత్వం వద్ద బియ్యం నిల్వలు సౌకర్యవంతమైన స్థాయిలో ఉన్నాయని వారు చెబుతున్నారు. సరఫరా తక్కువగా ఉన్న ప్రాంతాలు, రకాల్లోనే ఒత్తిడి ఎక్కువగా ఉందన్నారు. కాగా, వర్షాభావంతో 2026-27 ఖరీఫ్లో దేశవ్యాప్తంగా వరి సాగు విస్తీర్ణం 4న తగ్గి 4.2 కోట్ల హెక్టార్లకు పరిమితమైంది. 2025-26లో బియ్యం ఉత్పత్తి 15.4 కోట్ల టన్నులు. 2026-27లో అది సుమారు 14.7 కోట్ల టన్నులకు తగ్గవచ్చని వాణిజ్య వర్గాల అంచనా.

దక్షిణాదికి భారత్ రైస్

మార్కెట్లో బియ్యం సరఫరా పెంచేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. 'భారత్ రైస్' పేరుతో విక్రయించేందుకు నాఫెడ్, ఎన్సీసీఎఫ్, కేంద్రీయ భండార్లకు అదనపు బియ్యం కేటాయిస్తోంది. దక్షిణాదిలో అందుబాటులో ఉన్న అన్ని పంపిణీ మార్గాలనూ ఉపయోగించుకోవాలని ఆయా సంస్థలకు సూచించింది. ఈ వేలం ద్వారా బియ్యం అమ్మకాల లక్ష్యాన్ని 2026-27కు గాను 25 లక్షల టన్నుల నుంచి 50 లక్షల టన్నులకు పెంచింది. అక్టోబరు 31 నాటికి ఈ పథకం కింద ప్రైవేటు సంస్థలకు సుమారు 25లక్షల టన్నులు అమ్ముడయ్యాయి.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి: ఎంపీ చామల



శాలిగౌరారం : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచించారు. శాలిగౌరారం మండల స్థాయి సమీక్షా సమావేశంలో అధికారులను, సర్పంచులను ఉద్దేశించి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి సమావేశం నుంచి మరో సమావేశం నాటికి అభివృద్ధిలో స్పష్టమైన మార్పు కనిపించాలని అన్నారు. సర్పంచులు గ్రామాల్లోని ప్రజా సమస్యలు, బడ్జెట్, పాఠశాలల సమస్యలపై పూర్తి అవగాహనతో సమావేశాలకు హాజరుకావాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని, రాబోయే శుక్రవారం కలెక్టర్ సమక్షంలో వాటిపై చర్చించి పరిష్కారానికి అవసరమైన హామీలు పొందుతామని తెలిపారు. ఎంఈఓలు, ఉపాధ్యాయులు పాఠశాలల పనితీరుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని, చెరువుల కింద ఉన్న సాగునీటి కాలువల లైనింగ్ పనులకు వెంటనే అంచనాలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని ఎంపీ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ రమాదేవి, మార్కెట్ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, తహసీల్దార్ మాధవరావు,పంచాయితీ రాజ్ డిఈ కొండయ్య,ఇంచార్జ్ ఎంపీడీఓ మహేశ్వరం శ్రీనివాసచారి,ఎంఈఓ మందుల సైదులు,ఏపిఎం శంకర్, ఏపిఓ జంగమ్మ, మెడికల్ ఆఫీసర్ వెంకన్న, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

వెంకన్న కుటుంబాన్ని ఆదుకుంటాం

పరామర్శించిన ఎంపీ చామల



శాలిగౌరారం : శాలిగౌరారం మండలం మనిమద్దె కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుని తండ్రి బొడ్డుపల్లి వెంకన్న అకాల మరణవార్త తెలుసుకున్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎంపీ గారు హామీ ఇచ్చారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చామల అనిల్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చింత ధనుంజయ్, మాజీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు గంట్ల వేణు గోపాల్ రెడ్డి, షేక్ ఇంతియాజ్, వేముల గోపి, లోడంగి మహేష్, భూపతి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లింగాల కళమ్మ, శ్రీను, సర్పంచ్ కత్తుల యాదమ్మ, ఆంజనేయులు, ఉపసర్పంచ్ మాదు రాములు, శివరాత్రి వెంకన్న, వేముల రమేష్, మణి, స్వామి, కత్తుల లక్ష్మి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి

పేదింటి ఆడబిడ్డల వివాహాలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఆర్థిక భరోసా: పద్మావతి రెడ్డి



ప్రజా దీవెన,కోదాడ: పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన 219 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలు తల్లిదండ్రులకు ఆర్థిక భారంగా మారకుండా ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కోదాడ నియోజకవర్గంలో సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు కోదాడ మండలం: 70 మంది, మునగాల మండలం: 62 మంది, చిలుకూరు మండలం: 40 మంది, అనంతగిరి మండలం: 24 మంది, నడిగూడెం మండలం: 23 మంది మొత్తం: 219 మంది లబ్ధిదారులు.పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని ఆమె తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికిఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అప్పటి వరకు ఎమ్మెల్సీ ఫారమ్-18 సమర్పణ గడువు

నల్లగొండ కలెక్టర్ చంద్రశేఖర్ కీలక ప్రకటన



ప్రజా దీవెన, నల్లగొండ: వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టబద్రుల ని యోజకవర్గానికి కొత్త ఓటరు జా బితా తయారీలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం గతంలో జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం నవం బ ర్ 6, 2026 వరకు ఫారం-18 స మర్పించేందుకు చివరి తేదీగా ని ర్ణయించడం జరిగిందని, ఈనెల 25న ముసాయిదా ఓటరు జా బి తా ప్రచురణ, ఈనెల 25 నుండి డిసెంబర్ 10 వరకు ముసాయి దా ఓటరు జాబితా పై అభ్యంత రాలు, ఫిర్యాదుల స్వీకరణ ఉం టుందని, తుది ఓటరు జాబితా ను డిసెంబర్ 30న ప్రచురించడం జరుగుతుందని ఎన్నికల సంఘం పేర్కొందని, అయితే ఫారం -18 ల పై గందరగోళం తలెత్తకుండా ఎన్నికల సంఘం స్పష్టతనిచ్చి నట్లు కలెక్టర్ తెలిపారు. వరంగల్-ఖమ్మం- నల్గొండ పట్ట భద్రుల నియోజకవర్గానికి కొత్త ఓ టరు జాబితా తయారీలో భాగం గా ఓటరు నమోదు కు నవంబర్ 6 వరకు ఫారం-18లు సమర్పిం చవచ్చని, అయితే ముసాయిదా ఓటరు జాబితా పై అభ్యంతరాల స్వీకరణకు నిర్దేశించిన నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు, అలాగే తుది ఓటరు జాబితా ప్ర చురించిన డిసెంబర్ 30 తర్వా త పట్టబద్రుల నియోజకవర్గ నా మినేషన్ల చివరి తేదీ వరకు ఫా రం- 18 సమర్పించవచ్చని ఎ న్నికల సంఘం స్పష్టం చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. అందువల్ల వరంగల్- ఖమ్మం- న ల్గొండ పట్టబద్రుల నియోజకవర్గ పరిధిలో ఓటరుగా నమోదు చే సుకునేవారు అభ్యంతరాలు ప రిష్కారం సమయంలో, అలాగే తుది ఓటరు జాబితా సమర్పిం చిన అనంతరం నామినేషన్ల చివ రి తేదీ వరకు కూడా ఫారం -18 ని సమర్పించవచ్చని తెలిపారు.

పకడ్బందీగా పబ్లిక్ సర్వీస్ కమి షన్ పరీక్షలు



నల్లగొండ : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ని ర్వహిస్తున్న ఏ ఈ ఈ సివిల్, ట్రా న్స్పోర్ట్, ఆర్ అండ్ బి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జి ల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధి కా రులను ఆదేశించారు.శుక్రవారం అయన ఈ పరీక్షలు నిర్వహిస్తు న్న నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎ స్పిఆర్ ఉన్నత పాఠశాలలో ఏ ర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి వె ళ్లి తనిఖీ చేశారు.రెండు రోజుల పాటు నిర్వహించే ఏఈఈ సివి ల్, ట్రాన్స్ పోర్ట్, ఆర్ అండ్ బి ప రీక్షలకు 179 మంది అభ్యర్థు ల ను కేటాయించగా, ఉదయం 10 నుండి 12:30 వరకు, అలాగే మ ధ్యాహ్నం 2 నుండి 5 గంటల వ రకు నిర్వహించిన మొదటిరోజు పరీక్షకు 104 మంది అభ్యర్థులు హాజరుకాగా, 75 మంది గైర్హాజరై నట్లు అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఇబ్బం దులు రాకుండా చూసుకో వాల ని, తాగునీరు, టాయిలెట్లు, ఇత ర సౌకర్యాలు ప్రతిరోజు పరిశీ లించాలని కలెక్టర్ చెప్పారు. భ ద్రత కట్టుదిట్టంగా ఉండాలని అ న్నారు.ఫ్లైయింగ్ స్క్వాడ్ మరి యు సాంఘిక సంక్షేమ శాఖ డి ప్యూటీ డైరెక్టర్ శశిక ళ, పరీక్ష కేం ద్రం చీఫ్ సూపరింటెండెంట్ నీలం రెడ్డి, డిపార్టుమెంటల్ అధికారి, పరిశీలకులు, నల్గొండ ఆర్డీవో వై . అశోక్ రెడ్డి, టీజీపీ ఎస్సీ స్పెషలా ఫీసర్ సతీష్ కుమార్ తదితరు లు ఉన్నారు.

నల్లగొండ బిడ్డకు ఐపీఎస్ కిరీటం..!

డీసీపీ బి. రాములు నాయక్ ఎమ్మార్పీఎస్ ఘన సత్కారం



శాలిగౌరారం : మల్కాజిగిరి కమిషనరేట్ డీసీపీగా విధులు నిర్వహిస్తున్న బి. రాములు నాయక్ ఐపీఎస్ హోదా కల్పిస్తూ భారత ప్రభుత్వం పదోన్నతి కల్పించింది.

ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం అడ్లూర్ గ్రామానికి చెందిన ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ బోడ సునీల్ మాదిగ ఎమ్మార్పీఎస్ తరపున మల్కాజిగిరి కమిషనరేట్ లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. వృత్తి పట్ల నిబద్ధత కలిగిన అధికారిగా, అంబేద్కర్ దృక్పథాన్ని, అణగారిన, అట్టడుగు వర్గాల మూలాలను మరువని వ్యక్తిగా రాములు నాయక్ గారు గుర్తింపు పొందారు. విద్యార్థి తరం మారాలి, చరిత్రను తెలుసుకుని ఉన్నతంగా ఎదగాలనే ఆకాంక్ష కలిగిన అధికారిగా ఆయనకు పేరుంది. పోలీసింగ్ పరంగానే కాదు, ప్రజల సమస్యల పరిష్కారంలో కూడా ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు తనదైన శైలిలో సేవలందించారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు మానవతా దృక్పథంతో తన బాధ్యతలను గొప్పగా నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందారు. గతంలో వర్షాల కారణంగా రహదారి మొత్తం వరదతో నిండిపోతే ప్రత్యక్షంగా అక్కడికి వెళ్లి, రైతులకు ఇబ్బంది ఉన్నప్పుడు వడ్ల కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్లి ప్రజల కోసం ఫీల్డ్ మీద ప్రత్యక్షంగా పనిచేశారు. అలాంటి వ్యక్తి సేవలను గుర్తించి ఐపీఎస్ హోదా ప్రకటించడాన్ని సంతోషిస్తూ, ఎమ్మార్పీఎస్ తరఫున గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పక్షాన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.

రాష్ట్రంలో కోదాడ పశు వైద్యశాల సేవలు ఆదర్శనీయం



ప్రజా దీవెన, కోదాడ: తెలంగాణ రాష్ట్రంలోనే కోదాడ పశు వైద్య శాలలో అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని రాష్ట్ర పశు వైద్య పశుసంవర్ధక శాఖ అదనపు డైరెక్టర్ డాక్టర్ బి సుబ్బారాయుడు అన్నారు శుక్రవారం పట్టణం ప్రాంతీయ పశువైద్యశాలను ఆయన సందర్శించిన పశువైద్యశాలలో అందుతున్న వినూత్న పశువైద్య సేవలు, అన్ని రకాల శస్త్ర చికిత్సలు, పరిధి తో సంబంధం లేకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి వస్తున్న జంతువులకు సైతం లక్షలు ఖర్చయ్యే ఆపరేషన్లను సైతం ఉచితంగా నిర్వహిస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య సేవలు మాటల్లో చెప్పలేమని ఇంతటి అంకిత భావం జంతు ప్రేమ రైతు పక్షపాతి గుణాలు అత్యంత అరుదైన తన సేవలు వెలకట్టలేని తెలిపారు డా పి పెంటయ్య ఎక్కడ పని చేసినా అక్కడ తన ప్రత్యేక ముద్ర వేస్తూ ప్రజలలో డిపార్ట్మెంట్ కి మంచి గుర్తింపు తెస్తున్నారని కొనియాడారు.దేశంలోనే తొలిసారిగా పశుపోషకులకోసం నిర్వహిస్తున్న పశు ఔషధ బ్యాంక్ కోసం అదనపు సమయం కేటాయిస్తూ అధిక శ్రమకోర్చి కూడా. రైతులకు 20 కోట్ల పైన అదనపు ఆదాయం సృష్టించడం తనకే సాధ్యమైందని అన్నారు. ఆసుపత్రి ఆవరణలో భవిష్యత్ లో రైతులకు ఉచితంగా పశుగ్రాస విత్తనాలు గడ్డి కణుపులు సరఫరాకోసం పెంచుతున్న పశుగ్రాస క్షేత్రాన్ని తిలకించి అభినందించారు. సంకల్పం గొప్పదైతే పంచ భూతాలు సైతం అండగా ఉండి సహాయం చేస్తాయనీ అదే విధంగా పశుగ్రాస క్షేత్రానికి ఫెన్సింగ్ కోసం పౌల్ట్రీ యజమాని కిరణ్ ముందుకు రావడం అలాంటియసహాయమే అన్నారు.ఒక సూపర్ స్పెషాలిటీ పశువైద్యశాలలో అందించే అద్భుత సర్జరీలు నిర్వహిస్తున్న ఈ వైద్య శాలకు నూతన పక్కా భవనం ఆవశ్యకత ఎంతైనా ఉందని స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో కొత్త భవన నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు.కార్యక్రమములో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా సిరిపురపు సురేంద్ర, సిబ్బంది బడేటి శివ, కొండా సాయికృష్ణ, కాంపాటి చంద్రకళ, సాగర్ పాల్గొన్నారు.

స్పారోస్ చివరి శ్వాస వరకు పేద వర్గాల కోసం కృషి చేయాలి: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

ప్రజా దీవెన కోదాడ : స్పారోలు ఎవరిపై ఆధారపడకుండా బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగి చివరి శ్వాస వరకు పేద వర్గాల కోసం కృషి చేయాలని స్పేరోస్ నెట్ వర్క్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు శుక్రవారం చిల్కూరు మండల కేంద్రంలోని కందుకూరి గురవయ్య కుటుంబానికి భీమ్ హోమ్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు

ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నూతన హోమ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు అనంతరం మాట్లాడుతూ స్పేరోలు బలమైన ఆర్థిక శక్తిగా ఎదగాలని, ఎవరిపై ఆధారపడకుండా, ఎక్కడా తలవంచకుండా సొంతంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. చివరి శ్వాస



వరకు పేద వర్గాల కోసమే కృషి చేస్తానన్నారు. గురవయ్య అకాల మరణం చెందగా, స్పేరోస్ నెట్వర్క్ నాయకులందరూ కలిసి బాధిత కుటుంబానికి ఇంటి నిర్మాణం ప్రారంభించారుఈ కార్యక్రమంలో స్పేరోస్ రాష్ట్ర అధ్యక్షులు బత్తిని వీరయ్య, సీనియర్ నాయకులు చెడపంగు రవికుమార్, జిల్లా అధ్యక్షులు పిడమర్తి దశరథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి శివకృష్ణ, అధికార ప్రతినిధి విజయ నిర్మల, ఉపాధ్యక్షురాలు జ్యోతిరాణి, కోశాధికారి సునీత, ఈసీ మెంబర్ ఉపేందర్, పుల్లయ్య, సరిత, జిల్లా కమిటీ సభ్యులు సంపత్ కుమార్, రాకేష్, మండల అధ్యక్షులు శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం సంచలన తీర్పు

మహిళపై లైంగిక దాడికియత్నం, ఆ త్మహత్యకు ప్రేరేపణ, నిందితుడికి 31ఏళ్ల కఠిన కారాగార శిక్ష



ప్రజా దీవెన, నల్లగొండ: మహిళ పై లైంగిక దాడికి యత్నించడం, అక్రమంగా నిర్బంధించడం, ఆత్మ హత్యకు ప్రేరేపించడం వంటి తీవ్ర మైన నేరాలకు పాల్పడిన వ్యక్తికి న్యాయస్థానం కఠిన శిక్ష విధించిం ది. నిందితుడికి మొత్తం 31 సం వత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా వి ధిస్తూ నల్లగొండ ఎస్సీ, ఎస్టీ కేసు ల ప్రత్యేక న్యాయస్థానం తీర్పు వెలువరించింది. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు. నల్లగొండ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2021లో జరీ.చీశీ.270/2021, రాజ.చీశీ.1 41/2021గా ఈ కేసు నమోదైం ది. అనంతారం గ్రామానికి చెంది న వజ్జ శ్రీను అలియాస్ కార్తీక్ (3 1), ప్రస్తుతం నల్లగొండ పట్టణం లోని అబ్బాసియా కాలనీలో ని వాసం ఉంటున్నాడు. మహిళపై లైంగిక దాడికి యత్నించడం, ఆ మెను అక్రమంగా నిర్బంధించ డం, ఆత్మహత్యకు ప్రేరేపించడం తదితర ఆరోపణలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేప ట్టారు.

నాలుగు సెక్షన్ల కింద శిక్షలు

ఈ కేసుపై విచారణ చేపట్టిన నల్ల గొండ ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం కమ్ ×× అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి 06-11-2026 న తీర్పు ప్రకటించారు. నిందితు డికి ఐపీసీ సెక్షన్ 306 కింద 10 సంవత్సరాలు, సెక్షన్ 376 రెడ్ విత్ 511 కింద 10 సంవత్సరా లు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరో ధక చట్టంలోని సెక్షన్ 3(2)(జ)(జ ఖ) కింద 10 సంవత్సరాలు, ఐపీ సీ సెక్షన్ 342 కింద ఏడాది పాటు కఠిన కారాగార శిక్ష విధించారు. ప్రతి సెక్షన్ కింద రూ.5 వేల చొ ప్పున మొత్తం రూ.20 వేల జరి మానా విధించారు. అన్ని శిక్షలు ఏకకాలంలో అమలు చేయాలని న్యాయస్థానం ఆదేశించడంతో నిందితుడు మొత్తం 31 ఏళ్ల జై లు శిక్షను ఎదుర్కోనున్నాడు.

నేరస్తులకు శిక్షపడేలా కఠిన చర్య లు

ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చం ద్ర పవార్ మాట్లాడుతూ మహి ళ లపై, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వ ర్గాలకు చెందిన మహిళలపై నే రాలకు పాల్పడే వారిపట్ల పోలీస్ శాఖ ఏమాత్రం ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. ప్రతి కేసులో నా ణ్యమైన దర్యాప్తు, పక్కా సా క్ష్యాధారాల సేకరణ, న్యాయస్థా నంలో సమర్థవంతమైన వాద నలకు అవసరమైన సమన్వ యంతో నేరస్తులకు శిక్షలు పడే లా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పోలీస్, ప్రాసిక్యూషన్ బృందానికి అభినందనలు

ఈ కేసులో సమర్థవంతంగా ద ర్యాప్తు నిర్వహించిన అధికారు లు గుత్తా వెంకట్ రెడ్డి, జి. వెంక టేశ్వర్ రెడ్డితో పాటు ప్రస్తుత ఎస్ డీపీఓ కె. శివరాం రెడ్డి, సీఐ కె. ఆ దిరెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఎన్. శోభారాణి, ఆర్. అఖిల, డీసీఆ ర్‌బీ సీఐ శ్రీను నాయక్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ బి. వెంకటేశ్వ ర్లు, లైజన్ అధికారులు పి. నరేందర్, ఎన్. మల్లికార్జున్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. కే సు నమోదు నుంచి తుది తీర్పు వెలువడే వరకు సమన్వయంతో పనిచేసిన ప్రతి ఒక్కరి కృషిని ప్ర శంసించారు. ఇదే నిబద్ధతతో భ విష్యత్తులోనూ విధులు నిర్వ హిస్తూ బాధితులకు న్యాయం జ రిగేలా పనిచేయాలని సూచిం చారు.

వృద్ధురాలి హత్య కేసులో సంచలన తీర్పు

ప్రధాన నిందితురాలికి రెండు జీవిత ఖైదులు, రూ.20 వేల జరిమానా

నల్లగొండ: ఆరేళ్ల క్రితం జరిగిన వృద్ధురాలి దారుణ హత్య కేసు లో నల్లగొండ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక సెషన్స్ కోర్టు కీలక తీర్పు వెలు వరించింది. హత్యకు పాల్పడిన ప్రధాన నిందితురాలికి రెండు జీ విత ఖైదులతో పాటు వివిధ సెక్ష న్ల కింద కఠిన కారాగార శిక్షలు, రూ.20 వేల జరిమానా విధించిం ది. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ శ రత్ చంద్ర పవార్ వెల్లడించారు.

2019 జూలై 1వ తేదీ తెల్లవారు జామున సుమారు 2 గంటల స మయంలో కేతేపల్లి మండలం కో ర్లపహాడ్ గ్రామంలోని రెగులగ డ్డ లో ఈ దారుణం చోటుచేసుకుం ది. గ్రామంలో కిరాణా దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న సయ్యద్ ఆశాబీ (74)ను బెల్ట్ షాప్ నిర్వహణకు సంబంధించిన పాత కక్షలు, మనస్పర్థల నేప థ్యంలో నిందితులు లక్ష్యంగా చేసుకున్నారు. పథకం ప్రకారం ఇంట్లోకి అక్రమం గా ప్రవేశించిన నిందితులు వృద్ధ రాలిపై గొడ్డలితో దాడి చేసి, కత్తి తో గొంతు కోసి హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఘటన జరిగిన రోజు ఉదయం మృతురాలి బంధువు సయ్యద్ జాకీర్ కేతేపల్లి పోలీసులకు ఫి ర్యాదు చేయడంతో కేసు నమో దైంది.

ముగ్గురు నిందితులపై కేసు నమోదు

క్రైమ్ నంబర్ 79/2019గా ఐపీ సీ 120(దీ), 452, 302, 201 రె డ్‌విత్ 34 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేప ట్టారు. ఈ కేసులో రెగులగడ్డకు చెందిన ముషం అంతమ్మ (54), బండపాలెంకు చెందిన చింతల శ్రీను (34), నేరేడుచెర్లకు చెందిన విప్పు ధనలక్ష్మి అలియాస్ ధన మ్మ (34)లను నిందితులుగా గు ర్తించారు. వారిని అరెస్టు చేసి, ఆ ధారాలతో న్యాయస్థానంలో అభి యోగపత్రం దాఖలు చేశారు.

ప్రధాన నిందితురాలికి డబుల్ జీవిత ఖైదు

సుదీర్ఘ విచారణ అనంతరం ఏ-1 ముషం అంతమ్మపై నేరం రుజువు కావడంతో న్యాయస్థానం రెం డు జీవిత ఖైదులు విధించింది. ఐపీసీ 302 హత్య నేరానికి జీవి త ఖైదు, రూ.5,000 జరిమానా. ఐపీసీ 120(B) నేరపూరిత కుట్ర కు మరో జీవిత ఖైదు, రూ.5,00 0 జరిమానా. ఐపీసీ 452 ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5,000 జరిమానా, ఐపీసీ 201 ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5,000 జరిమానా మొత్తంగా రూ.20 వే ల జరిమానా విధించింది. జరి మానా చెల్లించని పక్షంలో ప్రతి సెక్షన్‌కు సంబంధించి నాలుగు నెలల సాధారణ జైలు శిక్ష అను భవించాలని తీర్పులో పేర్కొంది. ఇదిలా ఉండగా, ఏ-2 చింతల శ్రీ ను మరణించగా, ఏ-3 విప్పు ధ నలక్ష్మి అలియాస్ ధనమ్మపై న మోదైన అన్ని అభియోగాల నుం చి న్యాయస్థానం నిర్దోషిగా విడు దల చేసింది.

దర్యాప్తు అధికారులకు ఎస్పీ అభినందనలు

ఈ కేసు దర్యాప్తులో అప్పటి కేతే పల్లి ఎస్ఐ బి. రామకృష్ణ, శాలి గౌరారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు కె. కా స్ట్రో, పి.ఎన్.డి. ప్రసాద్ కీలకంగా వ్యవహరించారు. ఆధారాల సేకరణ, న్యాయస్థానంలో వాటి స మర్పణలో సమర్థవంతంగా పని చేశారు.ప్రభుత్వం తరఫునఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రేడ్-1 ఎస్. శోభా రాణి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రేడ్-1 ఆర్. అఖిల వాదనలు వినిపిం చారు. ప్రస్తుత కేతేపల్లి ఎస్హెచ్ఓ ఎస్. స తీష్, శాలిగౌరారం సీఐ పి. రాజ శేఖర్, నల్లగొండ ఎస్‌డీపీఓ కె. శి వరాం రెడ్డి, డీసీఆర్‌బీ సీఐ శ్రీను నాయక్ పర్యవేక్షణలో కోర్టు ప్రక్రి యలు కొనసాగాయి. కోర్టు డ్యూ టీ అధికారులు ఎం.డి. వసీం, జి. సురేష్, లైజన్ అధికారులు పి. న రేందర్, ఎన్. మల్లికార్జున్ సాక్షు ల హాజరు, కోర్టు సమన్వయంలో కీలక పాత్ర పోషించారు. వృద్ధురా లి హత్య కేసులో ప్రధాన నింది తురాలికి జీవిత ఖైదు పడేలా కృ షి చేసిన అప్పటి దర్యాప్తు అధి కారులు, ప్రస్తుత పోలీసు అధి కారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కోర్టు డ్యూటీ, లైజన్ అధికారు లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రత్యేకంగా అభినందిం చారు.

కోదాడ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి: ఎమ్మెల్యే



ప్రజా దీవెన,కోదాడ: నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శు క్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెప్మా, పంచాయతీరాజ్, మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజినీరింగ్ తదితర శాఖల అధికారులతో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా నియోజకవర్గ పరిధిలో నూతనంగా మంజూరైన అభివృద్ధి పనులు, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలు, రహదారుల నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. రూ.26 కోట్లతో 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి. కోదాడ పట్టణంలో రూ.26 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులపై ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రత్యేకంగా సమీక్షించారు. ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి దశలో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. కోదాడ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ వైద్య సేవలు మరింత చేరువ కావాలంటే ఆసుపత్రి భవన నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాల్సిన అవసరం ఉ ందన్నారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం

కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా నూతనంగా మంజూరైన రహదారులు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, స్త్రీశక్తి భవనాల నిర్మాణ పనుల పురోగతిని ఎమ్మెల్యే సమీక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు మంజూరైన రహదారి పనులను త్వరితగతిన చేపట్టాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ అధికారులకు సూచించారు. గ్రామాల్లో పరిపాలనా సేవలను మరింత మెరుగుపరిచేందుకు గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశిం చారు. అదేవిధంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలు అందించేందుకు అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు ఉపయోగపడే స్త్రీశక్తి భవనాల నిర్మాణాలను ప్రాధాన్య క్రమంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

మెప్మా కార్యక్రమాలపై ప్రత్యేక సమీక్ష

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో అమలవుతున్న కార్యక్రమాలు, వాటి విధివిధానాలపై ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి సంబంధిత అధికారులతో చర్చించారు. ముఖ్యంగా మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతం, మహిళల ఆర్థిక స్వావలంబన, ఉ పాధి అవకాశాల మెరుగుదలకు సంబంధించిన అంశాలపై అధికారులతో చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతు కోదాడ పట్టణంలో 25 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని నూతనంగా మంజూరైన రహదారులు అంగనవాడి భవనాలు గ్రామపంచాయతీ భవనాలు శ్రీశక్తి భవనాలు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఇరిగేషన్ నూతన మున్సిపల్ కార్యాలయం తదితర భవనాలను నిర్మాణాలను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను ఆదేశించారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

నియోజకవర్గంలో విద్య, వైద్యం, రహదారులు, గ్రామీణ మౌలిక సదుపాయాలు, మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులను చేపట్టాలని, నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని అధికారులకు స్పష్టం చేశారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల ను సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో మెప్మా, పంచాయతీరాజ్, మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజినీరింగ్ తదితర శాఖల అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రియుడి మోజులో కట్టుకున్న భర్తనే కడతేర్చిన భార్య

ప్రియుడితో కలిసి ఇంట్లోనే దారుణ హత్య

చికెన్‌పల్లి సమీపంలో మృతదే హం పడేసి పరారీ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో కలకలం



ప్రజా దీవెన, జయశంకర్ భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దారుణ హత్య ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. ప్రి యుడిపై మోజుతో కట్టుకున్న భ ర్తనే హతమార్చేందుకు భార్య కు ట్ర పన్నినట్లు ప్రాథమిక సమాచా రం వెలుగులోకి వచ్చింది. ప్రియు డు సంతోష్‌తో కలిసి ఇంట్లోనే భ ర్తను హత్య చేసినట్లు ఆరోపణ లు వినిపిస్తున్నాయి.హత్య అ నంతరం మృతదేహాన్ని చికెన్‌ప ల్లి సమీపంలో పడేసి, నిందితులిద్దరూ అక్కడి నుంచి పరారైన ట్లు సమాచారం. ఈ ఘటన స్థా నికంగా తీవ్ర కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసు లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న మృ తుడి భార్యతో పాటు ఆమె ప్రి యుడు సంతోష్ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ హత్య వెనుక ఉన్న అసలు కారణాలు, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తు న్నారు. ప్రియుడి మోజు ఒక కుటుంబం లో విషాదాన్ని నింపిందా? ఈ దా రుణ హత్య వెనుక ఇంకా ఎ లాం టి కోణాలు బయటపడనున్నా యో పోలీసుల దర్యాప్తులో తేలా ల్సి ఉంది. స్థానిక పోలీసుకు కే సు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

క్రైస్తవ యువతులపై దాడి పాస్టర్స్ ఫెలోషిప్ నిరసన



శాలిగౌరారం : రంగారెడ్డి జిల్లా బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని ఆల్మాస్‌గూడ మారుతీ నగర్ వద్ద ఇద్దరు క్రైస్తవ యువతులపై జరిగిన దాడి ఘటనను శాలిగౌరారం మండల పాస్టర్స్ ఫెలోషిప్ తీవ్రంగా ఖండించింది. శాలిగౌరారం లో శుక్రవారం ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిందితులైన లక్ష్మీనారాయణ, శశివర్ధన్‌లతో పాటు దాడిలో పాల్గొన్న వారందరినీ చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మహిళలపై మతం పేరిట జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని, రాష్ట్రంలో ఎక్కడా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. భారత రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ, మహిళల గౌరవం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వాలను కాపాడాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు పాస్టర్ బి.ఇశ్రాయేలు, గౌరవ అధ్యక్షులు పాస్టర్ ఇ.బాలరాజు , ఉపాధ్యక్షులు గాజుల రమేష్ , ప్రధాన కార్యదర్శి కె.లాజర్, సహాయ కార్యదర్శి మొలుగూరి అంబేద్కర్ , కోశాధికారి పి.ఎలీషా,గౌరవ సలహాదారులు జి. ఆశీర్వాదం, సిహెచ్. దేవిడ్,తాందారు సీమోను, కార్యవర్గ సభ్యులు పాస్టర్ వి. హనోకు , జి. శ్యామ్సన్ పి. సాల్మన్ రాజు , ఏసు పాదం, ఎం. శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రాజెక్టుల్లో ఏఐ పరిజ్ఞానాన్ని వినియోగించాలి

ఎంజియూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్



ప్రజా దీవెన, నల్లగొండ: కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్‌లో పొంది న పరిజ్ఞానాన్ని విద్యార్థుల ప్రా జెక్టులకు అన్వయించి, నూతన ఆలోచనలను ప్రోత్సహించాలని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అధ్యాపకులకు సూచించారు. ఇంజినీరింగ్, కం ప్యూటర్ సైన్స్ అధ్యాపకుల కో సం నిర్వహించిన ఫ్యాకల్టీ డెవ లప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డీపీ) ముగింపు సభలో ఆయన మా ట్లాడారు.మెషీన్ లెర్నింగ్ మోడ ళ్లు, ఏజెంటిక్ ఏఐ వంటి అంశాల ను విద్యార్థులకు ప్రత్యేక అధ్య యన రంగాలుగా పరిచయం చే సి, ఆయా విభాగాల్లో శిక్షణ ఇ వ్వాలన్నారు. అధ్యాపకులు త మ రంగాల్లో నైపుణ్యం పెంపొం దించుకునేలా తదుపరి ఎఫ్‌డీపీ లను సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ విభాగాలకు విడివిడిగా నిర్వహిం చాలని సూచించారు. కార్యక్ర మాన్ని నిర్వహించిన విభాగాన్ని అభినందించారు. అనంతరం పా ల్గొన్న అధ్యాపకులకు ధ్రువపత్రా లు అందజేశారు. ఈ కార్యక్ర మంలో విభాగ అధిపతి జయం తి, ప్రిన్సిపాల్ డా హరీష్ కు మా ర్, డీన్ ఆచార్య రేఖ, ఇన్ఫ్రాస్ట్ క్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచా ర్య ఆకుల రవి తదితర అధ్యాప కులు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిపోయే సాగునీటి ప్రాజెక్టులు చేపడుతున్నాం

భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి







ప్రజా దీవెన, మిర్యాలగూడ: తమ ప్రభుత్వ హయాంలో చరి త్రలో నిలబడిపోయే ఇరిగేషన్ ప నులు చేపడుతున్నామని రాష్ట్ర నీటిపారుదల ,పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకు మార్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా మిర్యాల గూడ పట్టణం సమీపంలోని తుంగ పహాడ్ వద్ద 33 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 560 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ తమ 5 సంవత్సరాల పాలనలో ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో గోల్డెన్ పీరియడ్ గా మిగిలిపోతుందన్నారు. తమ హయాంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామని ,మునుగోడు, దేవరకొండ నియోజక వర్గాలకు సాగు నీరు అందించే డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేస్తామని, మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి తుమ్మిడిహట్టి ప్రాజెక్టు పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తామన్న ఆశా భావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. జిల్లాలోని బస్వాపూర్, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, తోపుచర్ల, కేశవాపూర్, కొండ్రపోలు, దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేస్తామన్నారు.దామరచర్ల మండలం శాంతి నగర్,రావుల పెంట వాగులపై ఒక్కొక్కటి 9 కోట్ల రూపాయల వ్యయంతో చెక్ డ్యాములను మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.వజీరాబాద్ మేజర్ లైనింగ్ పనులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.తాము అధికారంలోకి వచ్చాక నాణ్యమైన సన్న బియ్యం ఇస్తున్నామని,అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ పేదల సొంతింటి కళను నెరవేర్చడం లో భాగంగా రాష్ట్రంలో గత 3 సంవత్సరాలలో మొదటి విడత 4 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని,2 వ విడత కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన 3600 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో అసంపూర్తిగా మిగిలిపోయిన 1000 ఇండ్లను పూర్తి చేసి పేదలకు ఇవ్వాలని కలెక్టర్ తో కోరారు. ఎస్ ఎల్ బి సి పూర్తయితే , గ్రావిటీ పై నీళు ఇవ్వవచ్చన్నారు. నల్గొండ జిల్లాలో పెండింగ్ లో ఉ న్న లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తి చేయాలని కోరారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రానివారు నిరాశ పడవద్దని, విడతలవారీగా అర్హులందరికీ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని, వచ్చే విడతలో మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో పెద్ద ఎత్తున భారీ ఇందిరమ్మ ఇండ్ల కాలనీ చేపట్టి అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. తుంగపహాడ్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలో తన ఎంపీ నిధులనుండి గ్రంథాలయం, ఓపెన్ జిమ్ ను మంజూరు చేస్తున్నట్లు ఎంపీ ప్రకటించారు. అలాగే దామరచర్ల- రాజాపేట అండర్





పాస్ మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ 7 ఎకరాల 24 గుంటల స్థలంలో 24 బ్లాకుల్లో 560 ఇండ్లను మిర్యాలగూడ సమీపంలోని తుంగపాడు వద్ద నిర్మించి పేదలకు ఇవ్వడంతో వారి సొంత ఇంటి కల నెరవేరిందని అన్నారు. నూతనంగా ప్రారంభించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలో అంతర్గత రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పార్కు ,విద్యుత్తు, దేవాలయం వంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయని ,పేద ప్రజలు కావలసిన సౌకర్యాలతో పూర్తిస్థాయిలో కాలనీని ఏర్పాటు చేశామన్నారు. సుమారు 33 కోట్ల రూపాయలతో నిర్మించిన ఈ కాలనీకి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసామని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ ప్రారంభం తో పాటు, మిర్యాలగూడలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తహసిల్దార్ కార్యాలయాల పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, గృహనిర్మాణ శాఖ పిడి లోకి లాల్, జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, సర్పంచ్ గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష, డివిజన్, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం మంత్రులు, శాసనమండలి చైర్మన్ లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు ఉత్తర్వులను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా "మా ఇందిరమ్మ ఇంటిలో దీపావళి" గోడపత్రికను ఆవిష్కరించారు.

అన్ని గ్రామ పంచాయతీల్లో విబి జి రాంజీ పనులు ప్రారంభించాం

నల్లగొండ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్



ప్రజా దీవెన, నల్లగొండ: వి బి జి రాంజీ పథకం కింద జిల్లా లోని అన్ని గ్రామ పంచాయతీ ల లో పనులు ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వివరించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్గొండ జిల్లాలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి లో భాగంగా వివిజి రాంజీ కింద చేపట్టిన పనులపై జిల్లా కలెక్టర్ వివరాలను సి ఎస్ కు తెలియజేశారు. ఈ నెలలో వివిజి రాంజీ కింద ప్రతిరోజు 62,637 మంది కూలీలు పనిచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పథకం కింద గుర్తించిన పనులన్నింటిని చేపట్టడం జరిగిందని , ఈ సంవత్సరం 7200 కొత్త జాబ్ కార్డులు ఇచ్చామని, గతంలో తొలగించిన 4300 జాబ్ కార్డులను కూడా తిరిగి ఆక్టివేట్ చేయడం జరిగిందని ,ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్ ను, అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లను కూడా నియమించామని చెప్పారు. వి బి జి రామ్ జి పై అందరు సర్పంచులు, క్షేత్ర సహాయకులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, గతంలో గ్రామానికి 17 గా ఉన్న కూలీల సంఖ్య ప్రస్తుతం 64 కు పెరిగిందని, ఇక పై ప్రతివారం 10 మందిని పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎల్ నినో ను దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో నీటి నిలువ కట్టడాలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. వివిజీ రాంజీ కింద మంజూరైన పనులన్నిటిని గ్రౌండ్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజు పాఠశాలల్లో పనులు, తాగునీరు, ఇందిరమ్మ గృహ నిర్మాణం, భూసేకరణ తదిత అంశాలపై సమీక్ష నిర్వహించారు.రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డి ఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిఇఓ సుసింధర్ రావు, ఆర్డబ్ల్యూఎస్ అధికారు లు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

గ్లోబల్ వాల్యూ క్రియేషన్‌కు కేంద్రంగా హైదరాబాద్

ఏడాదిలో 1 00 కొత్త గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ల ఏర్పాటే లక్ష్యం

గ్లోబల్ టెక్నాలజీ అభివృద్ధి కేం ద్రాలు గా జీసీసీలను తీర్చిదిద్దు తాం

మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



ప్రజా దీవెన, హైదరాబాద్: అంతర్జాతీయ స్థాయి పెట్టుబడులు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞా నం, ఉపాధి అవకాశాలకు కేం ద్రంగా హైదరాబాద్‌ను తీర్చిది ద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందు కు సాగుతోంది. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు తమ కీలక కార్యకలా పాలు, పరిశోధన, ఉత్పత్తుల అ భివృద్ధి కేంద్రాలను హైదరాబా ద్‌లో ఏర్పాటు చేసేలా అనుకూ ల వాతావరణాన్ని కల్పిస్తున్నా మని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్ల డించారు.న్యూయార్క్ కేంద్రంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంస్థ లకు టెక్నాలజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సాఫ్ట్‌వేర్, డేటా, అనలిటిక్స్ సే వలు అందిస్తున్న పికో టెక్నాలజీ ఇండియా కార్యాలయాన్ని శుక్ర వారం హైటెక్ సిటీలో మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మా ట్లాడుతూ ఈ ఏడాది ప్రారంభం లో పికో సంస్థ ప్రతినిధులతో హై దరాబాద్‌లో పెట్టుబడులు, వ్యా పార విస్తరణపై జరిపిన చర్చలు ఇప్పుడు కార్యరూపం దాల్చడం సంతోషకరమన్నారు. రాష్ట్రంలో గ్లోబల్ కంపెనీల కార్యకలాపాల విస్తరణకు ప్రభుత్వం అన్ని విధా లా సహకరిస్తుందని స్పష్టం చేశా రు.

ఏడాదిలో 100 కొత్త జీసీసీలు

హైదరాబాద్‌లో ఏడాది వ్యవధి లో 100 కొత్త గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ల (జీసీసీ)ను ఏర్పాటు చే యడమే లక్ష్యంగా పెట్టుకున్నా మని మంత్రి వెల్లడించారు. ఈ కేంద్రాలను కేవలం సంప్రదాయ సేవలకే పరిమితం చేయకుండా అంతర్జాతీయ స్థాయి సాంకేతిక అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దు తామని తెలిపారు. ప్రొడక్ట్ డెవల ప్‌మెంట్, ఇంజినీరింగ్, డేటా అ నలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, ఆర్టి ఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అ త్యాధునిక రంగాల్లోనూ జీసీసీ లు కీలక పాత్ర పోషించేలా ప్రోత్స హిస్తున్నామని వివరించారు.

యువతకు అంతర్జాతీయ ఉద్యో గావకాశాలు

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ 30కి పైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తూ, 35 0కి పైగా సంస్థలకు సేవలందిస్తు న్న పికో టెక్నాలజీ హైదరాబా ద్ లో తన కార్యకలాపాలను విస్త రించడం రాష్ట్రానికి, స్థానిక యు వతకు కొత్త అవకాశాలను తీసు కువస్తుందన్నారు.ఈ సంస్థ రా కతో యువతకు అంతర్జాతీయ స్థాయి ఉ ద్యోగాలు, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అభి వృ ద్ధి చేసుకునే అవకాశాలు లభిస్తా యని పేర్కొన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముం దుకొచ్చే పారిశ్రామికవేత్తలు, సం స్థలకు ప్రభుత్వం పూర్తి సహకా రం అందిస్తుందని, పారిశ్రామికా భివృద్ధికి అవసరమైన మౌలిక స దుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రపంచ కంపెనీల పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంతో పాటు, స్థా నిక యువతకు అత్యాధునిక సాంకేతిక రంగాల్లో ఉపాధి అవ కాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంగా ఈ కార్యక్రమం ద్వారా స్పష్టమవుతోంది. ఈ కార్యక్రమం లో పికో టెక్నాలజీ వ్యవస్థాపకు డు, సీఈఓ జారోడ్ యూస్టర్, సీ ఐఓ సీతారాం గొర్రె, చీఫ్ పీపుల్ ఆఫీసర్ మాట్ నార్మన్ తదితరు లు పాల్గొన్నారు.

డిసెంబర్ 29న హైదరాబాదులో 'ప్రజా గర్జన'

సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు.....



ఖమ్మం నవంబర్ 06 : కేంద్రంలో బీజేపీ బిజెపి ప్రజా వ్యతిరేక పరిపాలనకు నిరసనగా డిసెంబర్ 29న హైదరాబాదులో ప్రజా గర్జన పేరుతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు తెలిపారు. శుక్రవారం ఖమ్మంలోని ఆ పార్టీ కార్యాలయం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం ప్రజల ప్రాథమిక ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ, ఓట్ చోరీకి, సంపద చోరీకి, సంసద్ చోరీకి, జిందగీ చోరీకి పాల్పడుతున్నదని దేశభక్తి, దైవభక్తి మాటున దేశద్రోహకర విధానాలకు పాల్పడుతున్నదన్నారు . కీలక వనరులను, ఖనిజాలను, ప్రభుత్వ ఆస్తులను, పరిశ్రమలను తమ గుజరాతీ, బేహారులైన ఆదానీ, అంబానీలకు కారు చౌకగా కట్టబెడు తున్నదన్నారు . ఎల్.ఐ.సి., ఐఓబీఐ, ఇతర రంగాలను దేశ, విదేశీ కార్పోరేట్ కంపెనీలకు అమ్మి వేసిందనీ,13 కోట్ల 40 లక్షల మంది పౌరుల ఓట్లు తొలగించి, చొరబాటు దారులంటూ దొంగ కబుర్లు చెబుతున్నారు. తొలగించిన వారిలో 3 వేల మందిని మాత్రమే వలసదారులని ఎన్నికల కమీషన్ చెప్పిం న్నారు.. ప్రజలు శతాబ్దాలుగా పోరాడి సాధించుకున్న ప్రాథమిక హక్కులు, కార్మిక, కర్షక హక్కులు, ఇతరత్రా దళితులు ఆదివాసుల, పేదల హక్కులను కాలరాస్తున్నదని దేశంలో పౌరులు మాట్లాడే పరిస్థితి, అడిగే పరిస్థితి లేకుండా చేస్తున్నదన్నారు . ఈ ఫాసిస్టు విధానాలకు, అణచివేత విధానాలకు వ్యతిరేకంగా, తీవ్ర నిరసన తెలపాలని పౌర సమాజాన్ని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ కోరుతున్నదని తెలియజేశారు.అలాగే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నో వాగ్దానాలు చేసి ఒకటి, రెండు పథకాలు అరాకొరా అమలు చేసింది తప్ప, అమలుకు పూనుకోలేదన్నారు . మూడేండ్ల పాలన గడిచినా కబుర్లతోనే కాలం గడుపుతున్నదన్నారు . పెన్షన్లు పెంచాలని, కార్మికులకు ఇచ్చే చేయూత పథకం అమలు చేయాలని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని, ఉపాధి హక్కు పథకాన్ని 250 రోజులకు పొడిగించి వేతనం 700 రూ।లు ఇవ్వాలని, పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు బకాయిలు ఇవ్వాలని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 42 వేలు రూ।లు ఇవ్వాలని, ఉద్యోగ ఖాళీలను నింపాలని, వ్యవసాయ కార్మికులకూ చేయూత పథకం అమలు చేయాలని, పేద రైతులు, కౌలు రౌతులకూ చేయూత పథకం అమలు చేయాలని, కరువు సహాయ చర్యలు చేపట్టాలని, మహిళలకు నెలకు రూ. 2500 లు ఇచ్చే హామిని అమలు చేయాలని, ఆటో కార్మికులకు, వ్యవసాయ కార్మికులకు సం।రానికి రూ. 12,000 ఇచ్చే హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీటన్నిటికీ నిరసనగా డిసెంబర్ 29న 'ప్రజా గర్జన' పేరుతో ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భారీ ప్రదర్శన, బహిరంగ సభ వుంటుందని ప్రజలు,ప్రజాస్వామికవాదులు పాల్గొనాలని కోరారు.

కరువు, వరద సహాయ చర్యలు చేపట్టాలి....

రాష్ట్ర మంతటా కరువు తాండవం చేస్తుందన్నారు . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తూ, మాటలు చెపుతూ కాలం వెళ్ళబుచ్చకుండా తక్షణమే విపత్కర పరిస్థితి కింద కరువు సహాయ చర్యలు చేపట్టాలన్నారు . మంచినీరు, పశుగ్రాసం కొరత లేకుండా చూడాలన్నారు . వంట నష్టపోయిన రైతులకు ఎకరాలకు రూ. 25 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలన్నారు . ఉపాధి పనులు పెంచాలన్నారు . విలేఖరుల సమావేశంలో మాస్ లైన్ జిల్లా కార్యదర్శి సి.వై. పుల్లయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, రామయ్య, మలీదు నాగేశ్వరరావు, బండెల వెంకయ్య, కోలేటి నాగేశ్వరరావు, కమ్మకొమటి నాగేశ్వరరావు, ఝాన్సీ, శోభ, కె శ్రీనివాస్, లాల్మియా పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీసీలే పాలకులని నిరూపిద్దాం

ఓటు యుద్ధంతో రాజ్యాధికారం చేపడతాం

బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించని పార్టీలను శంకరగిరి మాన్యాలు పట్టిస్తాం

2028 ఎన్నికల్లో బీసీలం రా జకీయ సునామీ సృష్టిస్తాం

బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



ప్రజా దీవెన, హైదరాబాద్: పరిపాలించడం ఏ ఒక్కరు సొత్తు కాదని, ఓటు అనే ఆయుధంతో బీసీలు ఒక్కటే జట్టు కడితే వచ్చే ఎన్నికల్లో బీసీలే పాలకులవుతారని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు

శుక్రవారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లోని దొడ్డి కొమరయ్య హాల్ లో బీసీ యువజన సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం జరిగింది. బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కుర్మా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వి హనుమంతరావు, టిఆర్ఎస్ శాసనమండలి పక్షనేత సిరికొండ మధుసూదనాచారి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు అసెంబ్లీ పార్లమెంటులో నామమాత్రపు రాజకీయం లేకపోవడం చాలా దుర్మార్గమన్నారు బీసీల ఓట్లతో గద్దెనెక్కిన అగ్రకులాల పార్టీలు పాలకులు బీసీలను విస్మరిస్తున్నాయని, అసెంబ్లీ సీట్లు ఇవ్వకుండా, బీసీ కులగన చేయకుండా బీసీలకు జనాభా దామాశి ప్రకారం రిజర్వేషన్ కల్పించకుండా తీరని అన్యాయం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు నేటి యువకులే రేపటి పాలకులుగా కావాలని అందుకోసం ఇప్పటినుండి ఓటు యుద్ధం మొదలు పెట్టాలని బీసీలకు అన్యాయం చేసింది రాజకీయ పార్టీలకు శంకరగిరి మాన్యాలు తప్పవని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీ పార్లమెంట్ సభ్యులు వి హనుమంతరావు మాట్లాడుతూ రోజురోజుకు బీసీలలో చైతన్యం పెరిగిందని ఈ చైతన్యం పాత రోజుల్లో ఉంటే ఇప్పటికే బీసీలకు రాజ్యాధికారం చేతికి ఉండేదన్నారు బీసీల రాజకీయ చైతన్యాన్ని విస్మరించిన రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడానికి వీలులేదని, బీసీలకు జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో వాటా కల్పించిన రాజకీయ పార్టీలను బీసీలు విశ్వసించాలని ఆయన కోరారు బీసీ కులగనణ కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించాలని విహెచ్ పిలుపునిచ్చారు. మాజీ స్పీకర్ ప్రస్తుత టిఆర్ఎస్ శాసనసభ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ బీసీలను అన్ని రాజకీయ పార్టీలు విస్మరిస్తున్నాయని బీసీల చైతన్యాన్ని తక్కువగా చూస్తున్నాయని అలాంటి పార్టీలకు బుద్ధి చెప్పాలంటే బీసీలు రాజకీయ పార్టీల వ్యాప్తంగా ఒక్కటే రోడ్డెక్కాలని ఆయన పిలుపునిచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో బీసీలు ముఖ్యమంత్రిగా కావాలని ప్రజలు కోరుకుంటున్నారని బిసిలకు రాజకీయ అధికారం వచ్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, బీసీలు రాజకీయాలలో యాచించకుండా శాసించే విధంగా కలిసికట్టుగా ఎదగాలని సిరికొండ సూచించారు.

బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్

విద్యార్థి దశ నుండి దశాబ్దానర కాలంగా బీసీ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేస్తూ అంచలంచలుగా బీసీ ఉద్యమంలో అనేక బాధ్యతలు నెరవేర్చిన రంగారెడ్డి జిల్లా తాండూరు పట్టణశీ రెడ్డి గణపురం గ్రామానికి చెందిన ఈడిగ శ్రీనివాస్ గౌడ్ ను బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ నియమించారు , బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులుగా పని చేస్తున్న శ్రీనివాస్ గౌడ్ ను రాష్ట్ర అధ్యక్షులుగా నియమించాలని రాష్ట్ర నలుమూలనని హాజరైన జిల్లా అధ్యక్షులు సూచించడంతో జాజుల శ్రీనివాస్ గౌడ్, ఈడీగా శ్రీనివాస్ ను రాష్ట్ర అధ్యక్షులుగా ప్రకటించారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన ఈడిగ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ ఉద్యమంలో రాష్ట్ర అధ్యక్ష పదవి అప్పజెప్పిన జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు రాష్ట్ర అధ్యక్ష పదవి అలంకారం కాకుండ బాధ్యతను మరింత పెంచిందని, తెలంగాణ రాష్ట్రంలో గ్రామస్థాయి నుండి బీసీ యువజన సంఘం నిర్మాణ పరంగా బలోపేతం చేస్తూ బీసీల రాజకీయ అధికారి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గుజ్జ కృష్ణకుమార్ గణేష్ చారి, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, తాటికొండ విక్రమ్ గౌడ్, రావులకోల్ నరేష్ ప్రజాపతి, గొడుగు మహేష్ యాదవ్, పిట్ల శ్రీధర్, ఉప్పరి శేఖర్ సగర, కాటేపల్లి వీరస్వామి, కౌల జగన్నాథం, చంద్రశేఖర్ గౌడ్, డా! రామాదేవి, పానుగంటి విజయ్, జజుల లింగం గౌడ్, గూడూరు భాస్కర్ మేరు, కొప్పుల చందు గౌడ్, బూడిద మల్లికార్జున్ యాదవ్, తారకేశ్వరి, సంధ్యారాణి, గోద వరుణ్ కుమార్ గౌడ్, గౌతమి, స్వర్ణ గౌడ్, ఇంద్రం రజక, గజ్జెల సత్యరాజ్ గౌడ్, లక్ష్మణ్, సిద్ధాంతం శ్యామల, గుంటి మహేష్, దేవిక, శ్రావణి, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.



అమెరికాలో నల్లగొండ జిల్లా యువతి అదృశ్యం

విద్యార్థిని ఆచూకీ కోసం మంత్రి కోమటిరెడ్డి ప్రత్యేక చొరవ



ప్రజా దీవెన, నల్లగొండ టౌన్: ఉన్నత చదువుల కోసం అమె రికా వెళ్లిన తెలంగా ణకు చెందిన విద్యార్థిని శ్రీజా రెడ్డి కోయా (23) అదృశ్యమైన ఘటన తీవ్ర ఆందో ళన కలిగిస్తోంది. ఈ నెల 2న నుంచి ఆమె ఆచూకీ లభించ కపోవడంతో అటు ఆమె రికాలో ని తెలుగు వాళ్లు, ఇటు స్వగ్రా మం లోని కుటుంబ సభ్యులు తీ వ్ర ఆందోళన చెందుతున్నారు. వి వరాల్లోకి వెళ్తే.. నల్ల గొండ జిల్లా కనగల్ మండలం శాబ్దుల్లా పురం గ్రామానికి చెందిన శ్రీజారెడ్డి కోయా ఏడాది క్రితం ఉన్నత చదువుల (MS) కోసం యూఎస్ వెళ్లారు. ఈ నెల 2న సాయంత్రం వాకింగ్ కోసం బయటకు వెళ్లిన శ్రీజ ఎంతకీ తిరిగి రాలేదు. ఆమె ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో ఆందోళన చెందిన స్నేహితులు, రూమ్మేట్స్ పోలీ సులకు సమాచారం అందించారు స్నేహితుల ఫిర్యాదు మేరకు ఈ నెల 3న స్థానిక పోలీసులు మిస్సింగ్ కేసు నమోదుచేశారు. శ్రీజ చివరిసారిగా తిరిగిన ప్రాం తాలను ఆధారంగా చేసుకుని కార్సన్ బీచ్, హార్బర్ పాయింట్ పరిసర ప్రాం తాల్లో పోలీసులు, ప్రత్యేక బలగాలు ము మ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. శ్రీజారెడ్డి మిస్సింగ్పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి నిరంతర సంప్రదింపులు జరుపుతున్నారు. ఆమె ఆచూకీ త్వరగా కనుక్కోవాలని.. ఇప్పటికే బోస్టన్ కాన్సులే ట్ జనరల్, కేంద్ర విదేశాంగ శాఖ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మెయిల్ ద్వారామంత్రి కోరారు. బోస్టన్ తానా ప్రతినిధి కృష్ణ ప్రసా ద్ ఫోన్లో మాట్లాడిన ఆయన మంత్రి చేసిన మెయిల్స్ ద్వారా స్థానిక పోలీసుల సహాయంతో శ్రీజ ఆచూకీ కోసం తీవ్రంగా కృషి చేస్తున్నట్లు వివరించారు.

కరీంనగర్ మహా పాదయాత్రకు నేనే వస్తా....

చట్ పూజ తరువాత కరీంనగర్ వస్తా...

కరీంనగర్ శ్రేణుల జోష్ చూడాలని ఉంది....

కేంద్ర మంత్రి బండి సంజయ్ తో నితిన్ నబీ...

రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై చర్చ.....



హైదరాబాద్ నవంబర్ 06 : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం న్యూఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాజ్యాంగబద్ధ సంస్థలపై కాంగ్రెస్, ఇండీ కూటమి చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొడుతూ సర్ విషయంలో వాస్తవాలను ప్రజల ముందుంచేందుకు కరీంనగర్ లో చేపడుతున్న 'మహా పాదయాత్ర'కు తానే స్వయంగా వస్తానని ఈ సందర్భంగా బండి సంజయ్ కు నితిన్ నబీ చెప్పారు.వాస్తవానికి ఈనెల 5న కరీంనగర్ రావాల్సి ఉన్నప్పటికీ, ఇతర కార్యక్రమాల్లో బిజీగా ఉన్నందున రాలేకపో యానన్నారు. ఈసారి 'చట్ పూజ' అనంతరం తప్పకుండా కరీంనగర్ వచ్చి మహా పాదయాత్రలో పాల్గొంటానని చెప్పారు. కరీంనగర్ లో కాషాయ శ్రేణుల జోష్ ను చూస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణలో పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన కార్యక్ర మాలపైనా నితిన్ నబిన్ బండి సంజయ్ తో చర్చించారు.

మూడు తరాల పోరాటాలకు ముగ్గురు బిడ్డలను అందించిన తెలంగాణ తల్లి

కరీంనగర్ జీవగడ్డకు తన చనుబాల ధారతో ముగ్గురు కొడుకులను పెంచి, పోషించి, తెలంగాణ ప్రజల ఒడికి అప్పజెప్పిన గొప్ప మాతృమూర్తి అల్లం బుచ్చమ్మ (96) కన్నుమూశారు.

ఆమె కేవలం ముగ్గురు కుమారులను కన్న తల్లి కాదు. తెలంగాణలో మూడు తరాలుగా కొనసాగిన విప్లవోద్యమాలకు, ప్రజాస్వామిక పోరాటాలకు, సాహిత్య సాంస్కృతిక చైతన్యానికి తమ జీవితాలను అనుసంధానించుకున్న ముగ్గురు సోదరులకు జన్మనిచ్చిన మాతృమూర్తి. అల్లం రాజయ్య, అల్లం వీరయ్య, అల్లం నారాయణ. ఈ మూడు పేర్లు కేవలం ఒక కుటుంబానికి చెందిన ముగ్గురు అన్నదమ్ముల పేర్లు కావు. తెలంగాణ ప్రజల పోరాట చరిత్రలో సాహిత్యంగా, పాటగా, పాత్రికేయ స్వరంగా వినిపించిన మూడు విభిన్న వ్యక్తీకరణలు. తెలంగాణ నేలపై సాగిన రైతాంగ పోరాటాలు, భూస్వామ్య వ్యతిరేక ఉద్యమాలు, విప్లవోద్యమాలు, ప్రజాస్వామిక హక్కుల కోసం జరిగిన సంఘర్షణలు, సామాజిక న్యాయం కోసం సాగిన ఉద్యమాలు --- వీటన్నింటితో ఈ ముగ్గురు సోదరుల జీవిత ప్రస్థానాలకు అనుబంధం ఉంది.ఆ సుదీర్ఘ ప్రజాపోరాటాల చరిత్రలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం కూడా ఒక ముఖ్యమైన పాయ. తెలంగాణ పోరాట చరిత్రను కేవలం ప్రత్యేక రాష్ట్ర సాధనతో ప్రారంభించి, రాష్ట్ర ఆవిర్భావంతో ముగించలేం. అంతకుముందు ఈ నేలపై సాగిన రైతాంగ తిరుగుబాట్లు, భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం జరిగిన పోరాటాలు, ప్రజాస్వామిక హక్కుల ఉద్యమాలు, సాంస్కృతిక ప్రతిఘటనలు -- – ఇవన్నీ తెలంగాణ సామాజిక చైతన్యానికి పునాదులు. అలాంటి చారిత్రక ప్రవాహంలో మూడు తరాల ప్రజాజీవితాన్ని స్పృశించిన అల్లం సోదరుల పాత్రను ప్రత్యేకంగా గుర్తించాలి. అల్లం రాజయ్య కేవలం కొన్ని ప్రసిద్ధ నవలల రచయిత మాత్రమే కాదు. దశాబ్దాలుగా తెలంగాణ ప్రజల జీవితాలను, రైతాంగ పోరాటాలను, వర్గ సంబంధాలను, అణచివేతను, తిరుగుబాటును, మారుతున్న సామాజిక పరిస్థితులను తన కథలు, నవలలు, ఇతర రచనల ద్వారా నిరంతరం అక్షరీకరిస్తున్న ప్రజారచయిత. ఆయన రచనా ప్రస్థానం ఒకటి రెండు పుస్తకాలతో ముగిసిపోయినది కాదు. అది కాలంతోపాటు కొనసాగుతున్న సాహిత్య ప్రయాణం. తెలంగాణ ప్రజల జీవితాల్లో వచ్చిన మార్పులను, సంఘర్షణలను, చారిత్రక పరిణామాలను నమోదు చేస్తున్న సుదీర్ఘ అక్షర ప్రస్థానం. అల్లం వీరయ్య ప్రజల పోరాటాలకు పాటను అందించిన గేయ రచయిత. ఆయన రాసిన "ఎర్ర ఎర్ర జెండెన్నియుల్లో... ఎర్ర ఎర్రనిది జెండెన్నియాలో" వంటి పాటలు ప్రజా ఉద్యమాల సాంస్కృతిక జ్ఞాపకాల్లో భాగమయ్యాయి. పాట ప్రజల నోట్లోకి వెళ్లినప్పుడు అది కేవలం రచయిత సొంతం కాదు. అది ప్రజల సమష్టి గొంతుకగా మారుతుంది. అలా ప్రజల గొంతుల్లో నిలిచిపోయే పాటలను అందించిన సాంస్కృతిక ప్రస్థానం ఆయనది. అల్లం నారాయణ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, ఉద్యమాలను, సామాజిక రాజకీయ పరిణామాలను పాత్రికేయ రంగం నుంచి వ్యక్తీకరించిన ప్రముఖుడు. జగిత్యాల జైత్రయాత్ర నుండి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర ముఖ్యమైనదే అయినప్పటికీ, తదుపరి తన ప్రజాజీవిత ప్రస్థానాన్ని కూడా పరిమితం చేసి చూడలేం. ఈ ముగ్గురు సోదరుల జీవితాలను కలిపి చూస్తే తెలంగాణలో సాహిత్యం, ప్రజాపాట, పాత్రికేయ రంగం వేర్వేరు దారుల్లో ప్రయాణించినప్పటికీ, ప్రజల జీవితాలతో అవి ఎంతగా ముడిపడి ఉన్నాయో అర్థమవుతుంది. ఒకరు ప్రజల బతుకులను కథలుగా రాశారు. మరొకరు ప్రజల తిరుగుబాటును పాటగా మలిచారు. ఇంకొకరు ప్రజల ఆకాంక్షలకు తన కలంతో గొంతుకయ్యారు.



ఈ మూడు ప్రజాస్వరాల వెనుక ఉన్నది ఒకే తల్లి --- అల్లం బుచ్చమ్మ

కరీంనగర్ జీవగడ్డ అంటే పోరాటాల పురిటిగడ్డ. జగిత్యాల జైత్రయాత్ర, సిరిసిల్ల రైతాంగ పోరాటాలు, ఉత్తర తెలంగాణలో సాగిన అనేక ప్రజా ఉద్యమాలు ఈ నేల చరిత్రలో చెరగని అధ్యాయాలు. అటువంటి నేలకు ముగ్గురు బిడ్డలను అందించిన బుచ్చమ్మ మాతృత్వాన్ని కేవలం ఒక కుటుంబపు పరిధిలో చూడటం సాధ్యం కాదు. ఆమె స్వయంగా ఏ పోరాటంలో పాల్గొన్నారో, ఎలాంటి కష్టాలను ఎదుర్కొన్నారో, తన బిడ్డల ప్రజాజీవితాన్ని ఎలా అనుభవించారో తెలుసుకోవాల్సిన చరిత్ర ఇంకా ఎంతో ఉండవచ్చు. కానీ ఆమె పెంచిన ముగ్గురు కుమారులు తెలంగాణ ప్రజాజీవితంలో సాధించిన స్థానం మాత్రం మన ముందున్న వాస్తవం. చరిత్ర సాధారణంగా పోరాడిన మనుషుల పేర్లను నమోదు చేస్తుంది. వారి వెనుక నిలిచిన తల్లుల పేర్లను మాత్రం చాలాసార్లు మరచిపోతుంది. కానీ పోరాటాల చరిత్రకు కూడా ఒక పురిటిగది ఉంటుంది. ఆ పురిటిగదిలో ఒక తల్లి ఉంటుంది. ఆ తల్లి ఒడిలోనే రేపటి రచయిత పెరుగుతాడు. రేపటి గేయకారుడు ఎదుగుతాడు. రేపటి ప్రజాస్వరం రూపుదిద్దుకుంటుంది.

ఆ అర్థంలో బుచ్చమ్మ ఒక గొప్ప మాతృమూర్తి. తెలంగాణ తల్లి. ఆమెను స్మరించుకోవడం అంటే కేవలం ముగ్గురు ప్రముఖుల తల్లికి నివాళి అర్పించడం కాదు. ప్రజా ఉద్యమాల వెనుక, సాహిత్య సాంస్కృతిక చరిత్ర వెనుక నిలిచిన అనేకమంది సామాన్య తల్లుల అసామాన్య మాతృత్వాన్ని గుర్తుచేసుకోవడం.

అమ్మా బుచ్చమ్మా...

నువ్వు కన్నది ముగ్గురు బిడ్డలనే కావచ్చు. కానీ ఆ బిడ్డల ద్వారా నువ్వు తెలంగాణకు మూడు ప్రజాస్వరాలను అందించావు. నీ బిడ్డల అక్షరాల్లో ఈ నేల బతుకుతుంది. వారి పాటల్లో ఈ నేల పోరాటాలు ప్రతిధ్వనిస్తాయి. వారి ప్రజాజీవిత ప్రస్థానాల్లో తెలంగాణ చరిత్రలోని అనేక అధ్యాయాలు కనిపిస్తాయి. నువ్వు భౌతికంగా దూరమైనా, ఆ చరిత్రతో ముడిపడిన నీ మాతృత్వపు జ్ఞాపకం నిలిచిపోతుంది. మూడు తరాల తెలంగాణ ప్రజాపోరాటాలకు ముగ్గురు బిడ్డలను అందించిన మాతృమూర్తీ... పోరాటాల పురిటిగడ్డ కన్న తెలంగాణ తల్లీ... నీకు శిరసు వంచి అశ్రునివాళి! అల్లం రాజయ్య, అల్లం వీరయ్య, అల్లం నారాయణ గార్లకు, వారి కుటుంబ సభ్యులందరికీ " అల్లం రాజయ్య సాహిత్య అధ్యయన కేంద్రం " తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం.

రెండో వన్డేకు వర్షం ముప్పు

మరోసారి యంగ్ పేసర్లపై టీమిండియా ఆశలు

న్యూజిలాండ్‌తో రెండో వన్డేకు సిద్ధమైన భారత జట్టు

సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో కొనసాగుతున్న టీమిండియా

తొలి మ్యాచ్‌లో రాణించిన పేస్ దళంపైనే అందరి దృష్టి

వెల్లింగ్‌టన్‌లో జరగనున్న మ్యాచ్‌కు వర్షం ముప్పు

గాయం కారణంగా సిరీస్‌కు దూరమైన కీలక బ్యాటర్ డెవాన్ కాన్వే



ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో గెలిచిన భారత జట్టు, ఇప్పుడు రెండో వన్డేకు సిద్ధమైంది. వెల్లింగ్‌టన్‌లోని హెన్రీ స్టేడియంలో శనివారం జరిగే ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను మరోసారి దెబ్బతీసి, సిరీస్‌లో 2-0 ఆధిక్యం సాధించాలని పట్టుదలగా ఉంది. అనుభవం లేని భారత పేస్ దళం తొలి వన్డేలో అంచనాలకు మించి రాణించింది. రేపటి మ్యాచ్‌లోనూ అదే జోరును కొనసాగించాలని చూస్తోంది. సిరీస్ ప్రారంభానికి ముందు భారత బౌలింగ్ విభాగంపై కొన్ని సందేహాలు వ్యక్తమైనప్పటికీ, తొలి మ్యాచ్‌లో యువ పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, గుర్నూర్ బ్రార్, అన్షుల్ కంబోజ్, తమ సత్తా చాటారు. వర్షం కారణంగా కుదించిన ఆ మ్యాచ్‌లో వీరు క్రమశిక్షణతో బౌలింగ్ చేసి కివీస్ బ్యాటర్లను కట్టడి చేశారు. ముఖ్యంగా, అర్ష్‌దీప్ సింగ్ ఎక్కువ వికెట్లు తీసినప్పటికీ, అన్షుల్ కంబోజ్ తన పది ఓవర్లలో 46 డాట్ బాల్స్ వేసి అత్యుత్తమ బౌలర్‌గా నిలిచాడు. టెస్ట్ మ్యాచ్ లెంగ్త్‌లో బంతులు వేస్తూ, స్వింగ్ రాబడుతూ కివీస్ బ్యాటర్లకు పెద్ద సవాల్ విసిరాడు. కోచ్ గౌతమ్ గంభీర్ వ్యూహాల్లో భాగంగా నలుగురు పేసర్లతో బరిలోకి దిగడం సత్ఫలితాలనిచ్చింది. మరోవైపు, భారత బ్యాటింగ్‌లో కొన్ని ఆందోళనలు ఉన్నాయి. వెస్టిండీస్‌పై పరుగుల వరద పారించి న్యూజిలాండ్‌లో అడుగుపెట్టిన కెప్టెన్ రోహిత్ శర్మ, తొలి మ్యాచ్‌లో డకౌట్‌గా వెనుదిరిగాడు. అతను ఈ మ్యాచ్‌లో శుభారంభం అందించాలని జట్టు ఆశిస్తోంది. విరాట్ కోహ్లీ (74) అద్భుతమైన ఫామ్‌లో ఉన్నప్పటికీ, ఇతర బ్యాటర్లు ముఖ్యంగా షార్ట్ బాల్స్‌ను ఎదుర్కోవడంలో ఇబ్బంది పడుతున్నారు. శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ షార్ట్ బాల్స్‌కు తడబడటం స్పష్టంగా కనిపించింది. ఈ బలహీనతను వారు త్వరగా అధిగమించాల్సి ఉంది. తొలి వన్డేలో భారత బౌలర్లు విసిరిన అదనపు బౌన్స్‌ను ఎదుర్కోవడంలో తమ బ్యాటర్లు విఫలమయ్యారని న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ అంగీకరించాడు. దీనికి తోడు, ఫీల్డింగ్ ప్రాక్టీస్‌లో తలకు గాయం కావడంతో కీలక బ్యాటర్ డెవాన్ కాన్వే మిగిలిన సిరీస్‌కు దూరమవడం వారికి పెద్ద ఎదురుదెబ్బ. ఈ మ్యాచ్‌కు వాతావరణం కూడా పెద్ద సవాలుగా మారింది. శుక్రవారం వెల్లింగ్‌టన్‌లో చిరుజల్లులు పడటంతో ఇరు జట్లు తమ ట్రైనింగ్ ప్రణాళికలను మార్చుకున్నాయి. న్యూజిలాండ్ జట్టు ఇండోర్ ఫెసిలిటీస్‌లో ప్రాక్టీస్ చేయగా, భారత జట్టు తమ ప్రాక్టీస్‌ను పూర్తిగా రద్దు చేసుకుంది. మ్యాచ్ రోజున కూడా వర్షం పడే అవకాశం 60% వరకు ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఇది మ్యాచ్ ఫలితాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉంది.

రెండు జట్ల వివరాలు:

భారత జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, అన్షుల్ కంబోజ్, అకిబ్ నబీ, గుర్నూర్ బ్రార్, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ఇషాన్ కిషన్, కుల్దీప్ యాదవ్, నమన్ ధీర్.

న్యూజిలాండ్ జట్టు: మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), టామ్ సీఫర్ట్, హెన్రీ నికోల్స్, టామ్ లాథమ్ (వికెట్ కీపర్), విల్ యంగ్, గ్లెన్ ఫిలిప్స్, డారిల్ మిచెల్, మైఖేల్ బ్రేస్‌వెల్, జాకబ్ డఫ్ఫీ, కైల్ జేమీసన్, మాథ్యూ ఫిషర్, మాట్ హెన్రీ, బ్లెయిర్ టిక్నర్, నాథన్ స్మిత్.

ఈ మ్యాచ్ సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం కానుండగా, జియోస్టార్‌లో స్ట్రీమింగ్ అందుబాటులో ఉంటుంది.

మోదీతో సూర్యకుమార్ యాదవ్ భేటీ

'రామ్, సరయూ' అంటూ ప్రధాని ట్వీట్



భారత క్రికెట్ జట్టు మాజీ టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నేడు ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యాడు. ఈ భేటీకి సూర్య తన కుటుంబంతో సహా హాజరయ్యాడు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. సూర్యకుమార్ పిల్లలతో ఆప్యాయంగా గడిపారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని తన 'ఎక్స్' ఖాతాలో ఒక ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. సూర్యకుమార్ పిల్లల పేర్లను ప్రస్తావిస్తూ, దీపావళి పండుగ వాతావరణంలో రామ్, సరయూల రాకతో పండుగ వాతావరణం మరింత పవిత్రంగా, దివ్యంగా మారిందని పేర్కొన్నారు. ఈ భేటీలో ఈ ఏడాది ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో భారత్ సాధించిన చారిత్రక విజయంలో భాగంగా గెలుచుకున్న బంగారు పతకంతో సూర్యకుమార్ కనిపించాడు. ప్రధాని మోదీ ఆ పతకాన్ని చేతిలోకి తీసుకుని పరిశీలించి, సూర్యకుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ దృశ్యం టీమిండియా చారిత్రక విజయాన్ని గుర్తుచేసింది. టీ20 ఫార్మాట్‌లో సూర్యకుమార్ యాదవ్‌కు అద్భుతమైన రికార్డు ఉంది. 2022, 2023 సంవత్సరాల్లో వరుసగా 'ఐసీసీ మెన్స్ టీ20 క్రికెటర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును గెలుచుకున్నాడు. 2022 అక్టోబర్‌లో ఐసీసీ టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానానికి చేరుకున్న సూర్యకుమార్, 2023 జనవరిలో 910 పాయింట్లతో కెరీర్‌లోనే అత్యధిక రేటింగ్‌ను సాధించాడు. సూర్యకుమార్ నాయకత్వంలోనే భారత్ 2025 టీ20 ఆసియా కప్, 2026 టీ20 ప్రపంచకప్‌లను కైవసం చేసుకుంది. వరుసగా రెండుసార్లు టీ20 ప్రపంచకప్ గెలిచిన తొలి జట్టుగా భారత్ రికార్డు సృష్టించడంలో కీలకపాత్ర పోషించాడు. అయితే, ఇంతటి ఘనవిజయం సాధించిన కొద్ది రోజులకే అతనిపై వేటు పడటం గమనార్హం. ఐర్లాండ్, ఇంగ్లండ్‌తో జరగనున్న యూకే పర్యటనకు ప్రకటించిన టీ20 జట్టులో సూర్యకుమార్‌కు చోటు దక్కలేదు. ఇటీవల కాలంలో సూర్య బ్యాటింగ్ ఫామ్ కాస్త తగ్గడమే ఇందుకు కారణమని సమాచారం. అతని స్థానంలో ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా ఆకట్టుకున్న శ్రేయస్ అయ్యర్‌ను బీసీసీఐ కొత్త టీ20 కెప్టెన్‌గా నియమించింది. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రధానితో సూర్యకుమార్ భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

కోహ్లీ 100 సెంచరీల కల నెరవేరేనా?

2027 ప్రపంచకప్ లోపు కష్టమంటున్న మాజీ కోచ్!



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీల మైలురాయిని అందుకోవాలని అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే 2027 వన్డే ప్రపంచకప్‌లోపే ఈ ఘనత సాధించడం కష్టమేనని భారత జట్టు మాజీ సహాయ కోచ్ అభిషేక్ నాయర్ అభిప్రాయపడ్డాడు. ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే కోహ్లీకి తగినన్ని మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉండాలని పేర్కొన్నాడు. ప్రపంచకప్ వరకు ఉన్న సమయాన్ని పరిగణనలోకి తీసుకుంటే వంద సెంచరీల మార్కును అందుకోవడానికి సరిపడా మ్యాచ్‌లు లేవని జియోస్టార్‌తో చెప్పాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లలో కలిపి కోహ్లీ 86 సెంచరీలు చేశాడు. భారత మాజీ క్రికెటర్ చతేశ్వర్ పుజారాతో కలిసి నాయర్ ఈ అంశంపై చర్చించాడు. "కోహ్లీ వంద సెంచరీలు చేయాలని నేనూ కోరుకుంటున్నా. కానీ ఆ స్థాయికి చేరుకోవాలంటే తగినన్ని మ్యాచ్‌లు ఆడాలి కదా! ప్రపంచకప్ తర్వాత కూడా అతడు ఆడొచ్చు. అయితే అప్పటికి అతడి స్ఫూర్తి ఇదే స్థాయిలో ఉంటుందా అన్నది చెప్పలేం. అందుకే ప్రపంచకప్‌లోపే ఈ ఘనత సాధించడం కష్టమని భావిస్తున్నా" అని నాయర్ వివరించాడు. వన్డేల్లో అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాడిగా కోహ్లీ ఇప్పటికే రికార్డు సృష్టించాడు. ఇప్పటివరకు ఈ ఫార్మాట్‌లో 55 శతకాలు బాదాడు. గతంలో సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న 49 సెంచరీల రికార్డును అధిగమించాడు. 2023 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్లో న్యూజిలాండ్‌పై ముంబయిలోని వాంఖడే స్టేడియంలో తన 50వ వన్డే సెంచరీ సాధించి చరిత్ర సృష్టించాడు.

ఇదే చర్చలో భారత జట్టు భవిష్యత్తు కూర్పుపైనా నాయర్ కీలక సూచనలు చేశాడు. హార్దిక్ పాండ్యాకు తోడుగా మరో ఆల్‌రౌండర్‌ను సిద్ధం చేయాలని అభిప్రాయపడ్డాడు. న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా వంటి పర్యటనల్లో ఇద్దరు సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్లు జట్టులో ఉంటే సమతూకం మెరుగవుతుందని చెప్పాడు. ఇద్దరు ప్రధాన పేసర్లతో పాటు బ్యాటింగ్ చేయగల ఇద్దరు ఆల్‌రౌండర్లు ఉంటే జట్టుకు అదనపు బలం చేకూరుతుందని వివరించాడు. మరోవైపు హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ సమస్యలను దృష్టిలో పెట్టుకుని నితీశ్ కుమార్ రెడ్డిని ప్రత్యామ్నాయ ఆల్‌రౌండర్‌గా తీర్చిదిద్దాలని పుజారా సూచించాడు. హార్దిక్ అందుబాటులో ఉంటే అతడే తొలి ఎంపిక అని, అయితే ఏడాది పొడవునా పూర్తి ఫిట్‌నెస్‌తో ఉండలేకపోతున్నందున సమాన సామర్థ్యాలున్న మరో ఆటగాడు అవసరమని పేర్కొన్నాడు. వన్డే క్రికెట్‌పై అభిమానుల్లో ఆసక్తి పెంచేందుకు మళ్లీ ముక్కోణపు, నాలుగు దేశాల టోర్నీలను నిర్వహించాలని నాయర్, పుజారా అభిప్రాయపడ్డారు. మూడు, నాలుగు జట్లు పాల్గొనే టోర్నీల్లో ప్రతి మ్యాచ్ కీలకంగా మారుతుందని, ఆటగాళ్లను ఎక్కువగా చూసే అవకాశం అభిమానులకు లభిస్తుందని పుజారా చెప్పాడు. ఇలాంటి పోటీలు పెద్ద టోర్నీలకు జట్లను సిద్ధం చేయడంతో పాటు వన్డే ఫార్మాట్‌పై ఆసక్తిని పెంచుతాయని నాయర్ పేర్కొన్నాడు. షార్జాలో ఆస్ట్రేలియాపై సచిన్ టెండూల్కర్ ఆడిన చారిత్రక ఇన్నింగ్స్ వంటి జ్ఞాపకాలు ఇలాంటి టోర్నీలతోనే ముడిపడి ఉన్నాయని గుర్తుచేశాడు.

సెహ్వాగ్ తనయుడి విధ్వంసం

అండర్-19 ఆసియా కప్‌లో భారత్ శుభారంభం



అండర్-19 ఆసియా కప్‌లో భారత యువ జట్టు శుభారంభం చేసింది. శుక్రవారం జరిగిన తొలి మ్యాచ్‌లో నేపాల్‌పై 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ తనయుడు ఆర్యవీర్ సెహ్వాగ్ (70 నాటౌట్), కెప్టెన్ లక్ష్య రాయ్‌చందానీ (53 నాటౌట్) అర్ధశతకాలతో జట్టును గెలిపించారు. తొలుత బౌలర్లు నేపాల్‌ను 128 పరుగులకే కట్టడి చేయగా.. భారత ఓపెనర్లు లక్ష్యం చిన్నదిగా మార్చేశారు. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్‌కు ఇషాన్ సూద్ అదిరిపోయే ఆరంభం అందించాడు. కొత్త బంతితో స్వింగ్ రాబడుతూ నేపాల్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. 10 ఓవర్లలో నాలుగు మెయిడిన్లతో కేవలం 18 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. దీంతో నేపాల్ టాపార్డర్ కుప్పకూలింది. దర్శ్ సోనార్ (43) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. ఆశిష్ లుహార్ (29)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. అయితే వీరి భాగస్వామ్యాన్ని బ్రేక్ చేశాక నేపాల్ లోయర్ ఆర్డర్ బ్యాటర్లు త్వరగానే పెవిలియన్ చేరారు. అర్జున్ రాజ్‌పుత్ 3, యశ్వీర్ గౌడ్ 2 వికెట్లు తీయడంతో నేపాల్ 42.3 ఓవర్లలో 128 పరుగులకు ఆలౌటైంది. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆర్యవీర్, లక్ష్య రాయ్‌చందానీ అదిరిపోయే ఆరంభం ఇచ్చారు. తొలి కొన్ని ఓవర్లు ఆచితూచి ఆడిన ఈ జోడీ.. ఆ తర్వాత బౌండరీలతో విరుచుకుపడింది. ముఖ్యంగా నేపాల్ స్పిన్నర్లపై ఆర్యవీర్ ఎదురుదాడికి దిగాడు. క్రీజు బయటకు వచ్చి భారీ షాట్లు ఆడుతూ కేవలం 34 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేశాడు. మరోవైపు లక్ష్య రాయ్‌చందానీ స్ట్రైక్ రొటేట్ చేస్తూ ఇన్నింగ్స్‌ను నడిపించాడు. అతడు 59 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. చివరకు భారత్ 19.1 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా 129 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. ఈ గెలుపుతో 'గ్రూప్-ఏ'లో భారత్ రెండు పాయింట్లతో అగ్రస్థానానికి చేరింది. నెట్ రన్‌రేట్ 4.170గా నమోదైంది. భారత్ తన తదుపరి మ్యాచ్‌లో ఆదివారం చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది.



బెబో స్ఫూర్తితో సైజ్ జీరోకి మారిన 'అర్జున్ రెడ్డి' బ్యూటీ

తెలుగు సినీ పరిశ్రమలో సంచలనం సృష్టించిన -అర్జున్ రెడ్డి- చిత్రంలో బొద్దుగా, అమాయకమైన చూపులతో లవ్లీ -ప్రీతి శెట్టి-గా కుర్రకారు హృదయాలను కొల్లగొట్టిన శాలిని పాండే ఇప్పుడు గ్లామర్ రూపురేఖలను పూర్తిగా మార్చేసింది. నాడు బాలీవుడ్ బెబో కరీనా కపూర్ ఖాన్ చూపించిన సైజ్ జీరో స్ఫూర్తితో తీవ్రంగా శ్రమించిన ఈ బ్యూటీ, బాగా స్లిమ్ అయి సరికొత్త జీరో సైజ్ అవతారంలోకి మారిపోయింది. ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ లో షేర్ చేసిన డిజైనర్ డ్రెస్ ఫోటోషూట్‌లో శాలిని అందం కవ్విస్తూ.. ట్రెండీ గ్లామర్‌తో కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తోంది. ఈ సరికొత్త ఫోటోషూట్ కోసం స్టైలిస్టులు గౌర్వి దేశాయ్, నూపుర్ అభయ్ పధ్యే, హెయిర్ స్టైలిస్ట్ ప్రతీక్ష ముచండికర్, మేకప్ ఆర్టిస్ట్ సిమువా, ఫోటోగ్రాఫర్ ప్రిషా చందేల బృందం కలిసి పనిచేసింది. ఈ ఫోటోలకు శాలిని సింపుల్‌గా వర్ణనగా సింబాలిక్‌గా ఎమోజీలను క్యాప్షన్‌గా జోడించింది. కొద్ది గంటల్లోనే వైరల్‌గా మారిన ఈ పోస్ట్ కామెంట్ సెక్షన్‌లో అభిమానులు ఫైర్, హార్ట్ ఎమోజీలతో ప్రశంసల వర్షం కురిపించారు.--అందానికి ఒక పేరు ఉంటే అది కచ్చితంగా నీదే-- అంటూ నెటిజన్లు శాలిని స్టైలింగ్‌ను కొనియాడుతున్నారు.

అందమైన ప్రశంసలతో పాటు.. శాలిని నటించిన ప్రాజెక్ట్‌లకు సంబంధించిన కొన్ని కామెడీ డైలాగ్‌లు కూడా కామెంట్స్‌లో రీసౌండ్ చేస్తున్నాయి. ప్రత్యేకించి --దేఖో పాపా మైనే క్యా ఉగాయా హై.. గంజా పాపా గంజా-- అనే పాపులర్ డైలాగ్‌ను గుర్తుచేసుకుంటూ.. ఆ సీన్‌తోనే తాము శాలినికి వీరాభిమానులుగా మారామని పలువురు నెటిజనులు కామెంట్లు చేశారు. మొత్తానికి.. ఈ పోస్ట్ శాలిని పాండే ఫ్యాషన్ సెన్స్, మోడర్న్ గ్లామర్ ..స్లిమ్ లుక్ స్క్రీన్ ప్రెజెన్స్‌ను మరోసారి చాటిచెప్పడమే కాకుండా.. సోషల్ మీడియాలో ఈ యంగ్ బ్యూటీకి ఉన్న విపరీతమైన క్రేజ్‌ను ప్రతిబింబిస్తోంది.



వారణాసి.. ఇక స్ట్రాంగ్‌గా మొదలవ్వాలి!

'వారణాసి'కి సంబంధించిన నెక్ట్స్ అప్‌డేట్ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఏప్రిల్ 7న సినిమా విడుదల కానుండగా నవంబర్ కూడా వచ్చేసింది. అంటే చేతిలో ఉన్నది ఐదు నెలల సమయమే. ఇంత భారీ సినిమాకు ఇప్పటినుంచే ప్రమోషన్లు మరింత దూకుడుగా ఉండాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా రాజమౌళి గత సినిమాల ప్రచారంతో పోలిస్తే ఈసారి అసలు హడావుడి మొదలవ్వాల్సి ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు మహేష్ బాబు రుద్ర లుక్‌తో పాటు ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ పాత్రల పోస్టర్లు వచ్చాయి. కాన్సెప్ట్ వీడియోతో సినిమా విజువల్ స్కేల్‌ను పరిచయం చేశారు. 'సంచారి' పాట కూడా మంచి ఆదరణ పొందింది. అయితే మహేష్, రాజమౌళి కాంబినేషన్‌కు ఉన్న క్రేజ్ దృష్ట్యా ఈ పాట మరింత పెద్ద స్థాయిలో క్లిక్ కావాల్సిందనే అభిప్రాయాలు వచ్చాయి. అందుకే తర్వాత వచ్చే ప్రమోషనల్ కంటెంట్‌పై అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. రాజమౌళి సినిమాలకు పాటలు ఎంత పెద్ద బలమో గతంలో చాలాసార్లు రుజువైంది. 'బాహుబలి'లో 'ధీవర', 'పచ్చబొట్టేసిన' పాటలు ప్రత్యేకంగా నిలిచాయి. 'ఆర్ఆర్ఆర్'లో 'నాటు నాటు' ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. 'కొమురం భీముడో' ఎమోషనల్‌గా ఆకట్టుకోగా, 'దోస్తీ' పాట ఇద్దరు హీరోల బంధాన్ని పరిచయం చేసింది. సినిమా విడుదలకు ముందే పాటలతో ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో రాజమౌళి, కీరవాణి కాంబినేషన్‌కు మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. 'వారణాసి'లో ఆరు పాటలు ఉన్నట్లు కీరవాణి గతంలో చెప్పారు. 'సంచారి' తర్వాత మంచి మెలోడీ లేదా మహేష్ బాబు స్టెప్పులతో సాగే పాటను విడుదల చేస్తే ప్రమోషన్లకు మరో ఊపు రావచ్చు. మహేష్ సినిమాల్లో మెలోడీలకు ప్రత్యేకమైన ఆదరణ ఉంటుంది. రాజమౌళి సినిమాల్లోనూ పాటలను కథకు తగ్గట్టుగా రూపొందిస్తుంటారు. ఈసారి ప్రియాంక చోప్రాతో మహేష్ కాంబినేషన్‌లో వచ్చే పాట ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందనేది చూడాలి.

నేను అంత అందంగా లేను.. ఈ స్వచ్ఛతే సీత పాత్రకు ఔచిత్యం!



పాన్ వరల్డ్ సినిమాగా విడుదలైన -రామాయణ- గురించి బోలెడంత చర్చ సాగుతోంది. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రంలోని సీత పాత్ర గురించి కూడా సోషల్ మీడియాల్లో బిగ్ డిబేట్ నడుస్తోంది. అసలు సాయిపల్లవి ఎంపిక సరైనదేనా? అన్న చర్చ ఇప్పటికీ విడుదల తర్వాతా కొనసాగడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. సాయిపల్లవిపై కొన్ని విమర్శలు ఎదురవ్వగా.. చాలా ప్రశంసలు కూడా కురుస్తున్నాయి. నిజానికి సాయిపల్లవి తన సహజసిద్ధమైన నటనతో.. ఎలాంటి మేకప్ లేకుండా వెండితెరపై ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అరుదైన నటి. తమిళనాడులోని కోయంబత్తూరులో జన్మించి.. జార్జియాలో ఎంబీబీఎస్ పూర్తి చేసిన ఈ టాలెంటెడ్ బ్యూటీ నటనపై ఉన్న మక్కువతో చిత్రసీమలోకి అడుగుపెట్టారు. ప్రేమమ్ చిత్రంలో నటించినప్పుడు తాను సిమ్రన్ లా, త్రిషలా అందంగా లేనని కొంత భయపడినట్టు కూడా సాయిపల్లవి ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అంతేకాదు.. సాయిపల్లవి తమిళనాడులోని కోయంబత్తూరు నివాసి. తాను ఒక మలయాళీ అమ్మాయిని కాదని కూడా వెల్లడించారు. అలాగే తన తండ్రి పడుకర్ తెగకు చెందిన వారు కావడంతో ఆయన పడుకర్ భాష మాట్లాడతారని.. తన తల్లి తమిళియన్ అని కూడా వెల్లడించారు. బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు నితిష్ తివారీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన పాన్-ఇండియా మైథలాజికల్ ప్రాజెక్ట్ -రామాయణం-లో సీత పాత్రతో చర్చల్లోకొచ్చింది. భారతీయ చారిత్రక, పౌరాణిక కావ్యమైన రామాయణంలో సీత పాత్రకు సాయిపల్లవి నూటికి నూరు శాతం సరిపోతారంటూ సోషల్ మీడియాలో పెద్దఎత్తున ప్రశంసలు కురిసినా కొందరు విమర్శకులు మాత్రం పెదవి విరిచేసారు. ఆమె ముఖంలో ఉండే దైవిక చింతన.. హుందాతనం.. నిండైన సంప్రదాయ రూపం.. స్వచ్ఛమైన మనస్తత్వం ఈ పవిత్రమైన పాత్రకు మరింత వన్నె తెచ్చాయని అభిమానులు బలంగా విశ్వసించారు. సాధారణ హీరోయిన్ల మాదిరిగా కమర్షియల్ హంగులకు పోకుండా... తనకంటూ కొన్ని ప్రత్యేక నైతిక విలువలు పెట్టుకుని ముందుకు వెళ్తున్న సాయిపల్లవికి ఒక డాక్టర్‌గా చదువు పూర్తి చేసుకుని.. ఈ పవిత్రమైన పాత్రను దక్కించుకోవడం కెరీర్‌లోనే పెద్ద మైలురాయి. విమర్శలు సహజం. కానీ చాలా ప్రశంసల్ని కూడా అందుకుంటున్న విషయం మర్చిపోకూడదు. తాను సిమ్రన్ లా, త్రిషలా అందంగా లేకపోయినా ఒక పాన్ ఇండియా ప్రాజెక్టులో అవకాశం అందుకోవడం అంటే అది కేవలం ప్రతిభతోనే సాధ్యమని సాయిపల్లవి నిరూపించారు.

గార్జియస్ లుక్‌లో శ్రీలీల

డాక్టర్ కాబోయి యాక్టర్ అయ్యాం అంటూ ఇప్పటికే ఎంతోమంది సెలబ్రెటీలు చెప్పుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ జాబితాలోకి శ్రీ లీలా కూడా చేరారు. సెట్ లో నటిస్తూనే మరొకవైపు కాస్త ఖాళీ సమయం దొరికితే చాలు పుస్తకాలు తిరిగేసింది.ఆ కష్టానికి తగిన ప్రతిఫలం లభించింది. డాక్టర్ పట్టా కూడా అందుకుంది. ఇటు సినిమాలలో అద్భుతమైన నటన కనబరుస్తూ.. అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె.. అటు తన టాలెంట్ ను కూడా ప్రూవ్ చేసుకుంది.

శ్రీ లీల విషయానికి వస్తే.. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ భువన్ గౌడ తీసిన చిత్రాలను సోషల్ మీడియాలో చూసిన డైరెక్టర్ ఏ.పీ.అర్జున్ ఈమెకు తన దర్శకత్వంలో వచ్చిన కిస్ అనే చిత్రంలో అవకాశం ఇచ్చారు. 2019లో వచ్చిన ఈ చిత్రం ద్వారా ఈమె వెండితెరకు పరిచయ-ఎమైంది. తెలుగులో మాత్రం దర్శకుడు రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో వచ్చిన రొమాంటిక్ మ్యూజికల్ ఫిలిం పెళ్లి సందడి చిత్రంతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఇందులో తన అద్భుతమైన నటనతో విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. అయితే ఈమెకు కమర్షియల్ సక్సెస్ ఇచ్చింది మాత్రం రవితేజ హీరోగా నటించిన ధమాకా మూవీ. సినిమాల ద్వారా ఎంత బిజీగా ఉన్నా ఇటు సోషల్ మీడియాలో మాత్రం నిత్యం యాక్టివ్ గా ఉంటుంది శ్రీలీల. అందులో భాగంగానే తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. గార్జియస్ లుక్ లో ఉన్న ఈమె అందం చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రా రూపొందించిన సిల్వర్ లెహంగా సెట్ లో కనిపించి మెస్మరైజ్ చేసింది.



Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA